

మండలిలో చీఫ్‌విప్‌గా పంచుమర్తి



- అసెంబ్లీలో విప్‌లుగా బొండా, సౌమ్య, యార్లగడ్డ
- 'కూటమి' వర్క్‌షాపులో ప్రకటించిన సీఎం చంద్రబాబు



బొండా ఉమా



తంగిరాల సౌమ్య



యార్లగడ్డ వెంకట్రావు

విజయవాడ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణాజిల్లా టీడీపీ నేతలను మరిన్ని పదవులు వరించాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో కేసులకు భయపడకుండా ప్రజల తరఫున ప్రతిపక్షపాత్రను సమర్థవంతంగా పోషించి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారికి పార్టీ గుర్తింపును ఇచ్చింది. మూడు రోజుల కిందట ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో ఉమ్మడి జిల్లాకు సముచితస్థానం కల్పించిన సీఎం చంద్రబాబు ఇప్పుడు ఎమ్మెల్యేలకు గుర్తింపును ఇచ్చారు. అంశం ఏదైనా అనర్గళంగా మాట్లాడే పటిమ ఉన్న ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధను శాసన మండలిలో చీఫ్‌విప్‌గా నియమించారు. అసెంబ్లీలో విప్‌లుగా సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావును నియమించారు. కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులకు మంగళవారం జరిగిన వర్క్‌షాపులో చంద్రబాబు ఈ పదవులను ప్రకటించారు. పంచుమర్తి అనురాధ విజయవాడ మేయర్‌గా పనిచేశారు. తర్వాత పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. అనారోగ్యం నుంచి కోలుకుని వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలను తన వాగ్ధాటితో ఎండగట్టారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మెజారిటీ లేకపోయినప్పటికీ అనూహ్యంగా విజయం సాధించారు. దీనితో అనురాధ పేరు రాష్ట్రంలో మారుమోగింది. తంగిరాల సౌమ్య 2014లో టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్నారు. తండ్రి తంగిరాల ప్రభాకరరావు మరణానంతరం ఆమె రాజకీయ రంగప్రవేశం చేశారు. రాజకీయాల్లో ఆమె తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను సంపాదించారు. పేరుకు తగ్గట్టుగానే ఆమె సౌమ్యంగా ఉంటారు. వైసీపీ చేసిన ఇసుక దోపిడీపై ఆమె పోరాటాలు చేశారు. యార్లగడ్డ వెంకటరావు తొలిసారిగా ఎమ్మెల్యే అయ్యారు. ఆయనకూ మంచి గుర్తింపును చంద్రబాబు ఇచ్చారు.

చం పేస్తున్నాయ్!

» చిన్నారులపై రెచ్చిపోతున్న గ్రామసింహాలు 6లో

బూడిదతో కాసుల వేట



సడక్ రోడ్డులో బూడిదను డంప్ చేస్తున్న లారీ, టిప్పర్ (ఇన్‌సెట్‌లో) బూడిద లోడింగ్‌కు ఉంచిన మిషన్



మూలపాడు, జూపూడిలో భారీగా బూడిద నిల్వలు

పర్యావరణానికి హాని కలిగించే బూడిద కొందరికి కాసుల వర్షం కురిపిస్తోంది. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు, జూపూడి తదితర గ్రామాల్లో పాడుబడిన క్రషర్లనే స్థావరాలుగా చేసుకుని భారీగా బూడిద నిల్వ చేస్తున్నారు. డిమాండ్ ఆధారంగా ధరలు నిర్ణయించి మిషన్లతో లోడ్ చేయించి మరీ యథేచ్ఛగా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. స్థానికంగా టిప్పరుకు రూ.6 వేలు, అదే హైదరాబాద్‌కు అయితే రూ.25 వేల నుంచి 30 వేల వరకు వసూలు చేస్తున్నారు. వీటిని నియంత్రించాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తు న్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ బూడిద దందా వెనుక అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.



మూలపాడులో ఓ క్రషర్‌లో నిల్వ ఉంచిన బూడిద

- » పాడుబడిన క్రషర్లే స్థావరాలు.. మిషన్లతో లోడింగ్
- » డిమాండ్‌ను బట్టి రేటు నిర్ణయించి యథేచ్ఛగా అక్రమ రవాణా
- » స్థానికంగా టిప్పరు బూడిద రూ. 6 వేలు
- » హైదరాబాద్‌కు అయితే రూ.25 వేల నుంచి 30 వేలుపైనే..

ఇబ్రహీంపట్నం,ఆంధ్రజ్యోతి : ఎన్టీటీపీఎస్ బూడిద చెరువు నుంచి బూడిదను పెద్ద ఎత్తున తరలించి ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు, జూపూడి తదితర ప్రాంతాల్లో పని చేయని స్టోన్ క్రషర్లలో భారీగా నిల్వ చేస్తున్నారు. అటు తర్వాత దాన్ని డిమాండ్‌ను బట్టి హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న ఇటుక, సిమెంట్ బిళ్లల తయారీ కంపెనీలకు హెచ్చు రేటుకు విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికంగా ఒక టిప్పర్ బూడిదను రూ.6 వేలకు రవాణా ఖర్చులతో తోలుతున్నారు. అదే హైదరాబాద్‌కు అయితే ఇక ట్రిప్పు రూ.25 వేలు నుంచి రూ.30 వేలు కూడా పలుకుతోంది. దీంతో బూడిద అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తోంది.

అధికార, ప్రతిపక్షాల బుకాయింపు

బూడిద నిల్వలు మావి కావు అంటే మావి కావు అని అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు బుకాయిస్తున్నారు. అయితే కూటమి అధికారంలోకి ఇచ్చినా ఇంకా కొందరు వైసీపీ నేతల చేతుల్లోనే బూడిద డంపింగ్ యార్డులు ఉన్నాయంటున్నారు కొందరు పాలకపక్ష నేతలు. ఇంతకు అవి ఎవరివి పాలకపక్ష నేతలవా లేక ప్రతిపక్ష నేతలవా అధికారులే తేల్చాల్సి ఉంది.

అక్రమార్కులకు అధికారుల సహకారం!

కొందరు ఎన్టీటీపీఎస్ అధికారులు సైతం బూడిద అక్రమార్కులకు పూర్తి సహకారం అందిస్తున్నారనే ఆరోపణలున్నాయి. భారీ ఎత్తున బూడిద అక్రమంగా నిల్వ చేసినా చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఎక్కడైనా బూడిద స్టాక్ ఉన్నట్లు తెలిస్తే వెంటనే దాన్ని సీజ్ చేసి డంపింగ్ చేస్తున్న టిప్పర్లకు లోడింగ్ ఆపేయాల్సి ఉంటుంది. కానీ అలాంటి చర్యలు ఇక్కడ శూన్యమంటున్నారు. దీంతో మూడు పువ్వులు, ఆరు కాయలుగా వ్యాపారం సాగుతోంది. ఇక పోలీస్, రెవెన్యూ అధికారులు చాలా మంది చేష్టలుడిగి చూస్తున్నారు. కొందరు అయితే మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

స్థావరాలు ఇవే

ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు వద్ద జాతీయ రహదారి వెంట పాడుపడిన స్టోన్ క్రషర్‌లో పెద్ద ఎత్తున బూడిద నిల్వ చేశారు. మూలపాడు నుంచి సడక్ రోడ్డులోకి వెళితే ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున బూడిద నిల్వలు కనిపిస్తాయి. జూపూడిలో సడక్ రోడ్డులో ఓ స్టోన్ క్రషర్‌లో సుమారు 20 మీటర్ల

మిగతా 6లో..



డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు రూ. 700 కోట్లు!

విజయవాడలో 7 కిలోమీటర్ల మేర నిడమానూరు బిగ్ ఫ్లైఓవర్

విజయవాడ నగరానికే అతి పెద్ద ఫ్లై ఓవర్‌గా అవతరించనున్న ప్రతిపాదిత నిడమానూరు ఫ్లై ఓవర్‌ను డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌గా అభివృద్ధి చేసేందుకు భారీ వ్యయం కానుంది. ప్రాథమికంగా రూ.700 కోట్లుపైన వ్యయం అవుతుందని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు భావిస్తున్నారు. తుది అంచనాలు వచ్చే సరికి అది కాస్త రూ.800 కోట్ల వరకు చేరుకోవచ్చని తెలుస్తోంది.

- ఇందులో మెట్రో కారణంగా 4.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్
- అలైన్‌మెంట్, అంచనాల బాధ్యత ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు ఎన్‌హెచ్ అప్పగింత
- ప్రాథమిక అంచనా రూ.700 కోట్లు.. తుది అంచనా రూ.800 కోట్లు అయ్యే అవకాశం.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : విజయవాడలో ఏడు కిలోమీటర్ల మేర నిడమానూరు బిగ్ ఫ్లైఓవర్ నిర్మించనున్నారు. ఇందులో నిడమానూరు జంక్షన్ నుంచి రామవరప్పాడు రింగ్ వరకు 4.7 కిలోమీటర్ల మేర మెట్రో అలైన్‌మెంట్ వస్తుంది. మెట్రో లైన్‌కు ఇబ్బందులు లేకుండా నిడమానూరు ఫ్లై ఓవర్‌ను నిర్మించాలంటే ఆ మేర డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ అనివార్యం. ఎన్‌హెచ్ ఫ్లై ఓవర్‌పైన మెట్రో ఫ్లై ఓవర్‌ను నిర్మించాల్సి ఉంటుంది. దీని కోసం బేస్‌మెంట్ నుంచే డబుల్ డెక్కర్ సామర్థ్యంతో కూడిన విధంగా ఫ్లై ఓవర్‌కు డిజైన్ చేయాల్సి ఉంటుంది. మొత్తంగా ఏడు కిలోమీటర్ల నిడమానూరు ఫ్లై ఓవర్‌లో 4.7 కిలోమీటర్ల మేర నిర్మించే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌కు అంచనాలను మాత్రం మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సిద్ధం చేస్తున్నారు. ప్రాథమిక సమాచారం మేరకు నిడమానూరు జంక్షన్ నుంచి రామవరప్పాడు రింగ్ రోడ్డు వరకు 4.7 కిలోమీటర్ల మేర రూ.700 కోట్ల అంచనా అవుతోందని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఇంజనీర్లు అభిప్రాయపడుతున్నారు. తుది అంచనాలలో ఈ మొత్తం రూ.800 కోట్లకు కూడా చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. నిడమానూరు ఫ్లై ఓవర్ మొత్తం పొడవు దాదాపుగా ఏడు కిలోమీటర్లు ఉండగా.. 4.7 కిలోమీటర్ల వరకు మెట్రో అలైన్‌మెంట్‌ను దృష్టిలో ఉంచుకుని డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌గా తీర్చిదిద్దటానికి అవసరమైన విధంగా డిజైన్లు, అంచనాల రూపకల్పన బాధ్యతను ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కే ఎన్‌హెచ్ అధికారులు అప్పగించారు. డబుల్ డెక్కర్‌కు అదనంగా అయ్యే ఖర్చును ఎవరు భరిస్తారన్నది కూడా చర్చనీయాంశంగా మారుతోంది. ఫ్లై ఓవర్ వరకు అయ్యే ఖర్చును ఎన్‌హెచ్ భరించాల్సి ఉంటుంది. మెట్రో రైల్ కార్పొరేషన్‌కు ప్రస్తుతం దీని ఖర్చు భరించే పరిస్థితి లేదు. దీంతో మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ (మోర్త్) శాఖ

మిగతా 6లో..

విజయవాడ తూర్పు బైపాస్‌లో ఆప్షన్-2నే ప్రతిపాదించాం

ఆప్షన్ -1,3 అనే ప్రచారాలు అవాస్తవం

- రైతులను గందరగోళ పరిచే ప్రకటనలపై ఎన్‌హెచ్ ఆగ్రహం
- రియల్ ఎస్టేట్‌ను దృష్టిలో పెట్టుకుని తప్పుదారి పట్టించవద్దని విజ్ఞప్తి
- కేంద్రం నిర్ణయం తర్వాతే .. స్పష్టత వస్తుందని ప్రకటన

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : విజయవాడ తూర్పు బైపాస్ అలైన్‌మెంట్‌పై వస్తున్న ఊహాగానాలపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపాదిత ఆప్షన్లలో ఆప్షన్ - 2ను మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి ఎన్‌హెచ్ అధికారులు రికమండ్ చేస్తూ ప్రతిపాదించగా.. ఆప్షన్ - 3ని రికమండ్ చేసినట్టుగా సోషల్ మీడియాలో ప్రచారం జరగటాన్ని ఖండిస్తున్నారు. ఈ ప్రచారాలు వాస్తవం కాదని చెబుతున్నారు. తాము ఆప్షన్- 2ను మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి రికమండ్ చేశామని, ఇంకా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం రాలేదని పేర్కొంటున్నారు. అతి త్వరలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తుందని అప్పటి వరకు లేని పోని అపోహలకు తావివ్వవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.

కావాలనే తప్పుడు ప్రచారం

సోషల్ మీడియాలో కొందరు తూర్పు బైపాస్‌ను తప్పుదోవ పట్టించేలా ఆప్షన్- 1 కు ఆమోద ముద్ర వేశారని, ఆప్షన్-3కి ఆమోద ముద్ర వేశారని ఇలా రకరకాలుగా ప్రచారం చేయటంతో భూములిచ్చే రైతుల్లో అనవసర గందరగోళానికి తావిస్తున్నారన్నది ఎన్‌హెచ్ అధికారుల వాదన. ఆప్షన్- 2కు సంబంధించి తాము స్టేక్ హోల్డర్స్‌తో సమావేశం కూడా పెట్టుకోవటం జరిగిందని, కేంద్రానికి దీనిపైనే నివేదిక అందించామని అధికారులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని పెంచేందుకు కొంత మంది కావాలనే పొట్టిపాడు - కాజా అలైన్‌మెంట్ విషయంలో ఆప్షన్ - 1, 3 దగ్గర సర్వే జరుగుతోందని, పెగ్ మార్కింగ్ చేస్తున్నారంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది వాస్తవం కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పొట్టిపాడు నుంచి కాజ వరకు కన్సల్టెన్సీ మూడు ఆప్షన్లను సూచిస్తూ డీపీఆర్ రూపొందించిందని, ఇందులో భవన నిర్మాణాలకు నష్టం వాటిల్లకుండా భూములు మాత్రమే సేకరించగలిగే ఆప్షన్-2ను మాత్రమే కేంద్రానికి ప్రతిపాదించినట్లు చెబుతున్నారు. కేంద్రం స్థాయిలోనే ఎలాంటి నిర్ణయమైనా తీసుకోవాల్సి ఉంటుందని, అతి త్వరలో ప్రకటన వస్తుందని భావిస్తున్నామని, ఈ లోపు అనవసర గందరగోళాలకు తావిచ్చి రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఎన్‌హెచ్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

3 రోజులు వర్షాలు



వాతావరణశాఖ హెచ్చరికలు జారీ

ఆందోళనలో అన్నదాతలు

మచిలీపట్నం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : అల్పపీడనద్రోణి ప్రభావంతో దక్షిణకోస్తా తీరం వెంబడి రానున్న మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ మంగళవారం హెచ్చరికలు జారీ చేసింది. వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం ఒకమోస్తరు వర్షం కురిసింది. ఈ నెల 13, 14 తేదీల్లో దక్షిణ కోస్తా తీరం వెంబడి పలు ప్రాంతాల్లో ఏడు సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ నెల 15వ తేదీన ఒకమోస్తరు వర్షం కురుస్తుందని, వర్షంతో పాటు గంటకు 45నుంచి 55కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది.

వరికోతలు ప్రారంభం కావడంతో రైతుల్లో గుబులు

జిల్లాలోని కంకిపాడు, ఉయ్యూరు, గూడూరు, మచిలీపట్నం తదితర ప్రాంతాలలో ముందస్తుగా వరినాట్లు పూర్తి చేసిన, తక్కువ వ్యవధిలో కోతకు వచ్చే వరి వంగడాలు సాగు చేసిన ప్రాంతాల్లో వరికోతలు ప్రారంభమయ్యాయి. యంత్రాల ద్వారా వరి కోతలను రైతులు పూర్తి చేస్తున్నారు. వరికోతలు ప్రారంభించిన సమయంలో వర్షం కురుస్తుండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ నెల 15వ తేదీ నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని పౌరసరఫరాలశాఖ అధికారులు చెబుతున్నారు. కంకిపాడు మండలం కోలవెన్ను గ్రామరైతులు వరి కోతలు పూర్తి చేశామని, వర్షం కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలుకు అనుమతులు ఇవ్వాలని రైతు సేవా కేంద్రానికి మంగళవారం వెళ్లారు. ధాన్యం కొనుగోలు ఇంకా ప్రారంభం కాలేదని, తాము వేరే విధులు నిర్వహిస్తున్నామని అక్కడి వ్యవసాయశాఖ అసిస్టెంట్ చెప్పడంతో రైతులు వెనుదిరగాల్సి వచ్చింది. వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్న నేపథ్యంలో ధాన్యం మిల్లులకు ఆఫ్‌లైన్ పద్ధతిలో రవాణా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



నిమ్మకూరులో బాలయ్య

సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన స్వగ్రామమైన నిమ్మకూరులో మంగళవారం సందడి చేశారు. సమీప బంధువుల ఇంట్లో కొంత సమయం గడిపిన ఆయన గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

यूनियन बैंक / యూనియన్ బ్యాంక్

గుడివాడ బ్రాంచి (55340): 10-137, గ్రౌండ్ ఫ్లోర్, గుడివాడ - 521301

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము డిమాండ్ నోటీసు తేది 22-02-2023 ప్రకారం రావలసిన బకాయి మొత్తం **రూ. 31,51,348.94/-** (అక్షరాలా ముప్పై ఒక్క లక్ష యాభై ఒక్క వేయి మూడు వందల నలభై ఎనిమిది రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి** వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 29-11-2024**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఇ-వేలం తేది & సమయం : 29-11-2024, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు

ఋణగ్రహీతల వివరములు : 1) శ్రీ సుంకర శ్రీనివాసరావు, తండ్రి : సత్యనారాయణ, ఫ్లాట్ నెం. 414ఎ, వేద అపార్ట్‌మెంట్స్, పలివర్తిపాడు రోడ్డు, గుడివాడ, కృష్ణా జిల్లా, ఏపీ - 521301. **హామీదారు : శ్రీ సుంకర సత్యనారాయణ,** తండ్రి : సూర్యనారాయణ, డి.నెం. 2/119, ఇలపర్రు గ్రామం, నందివాడ మండలం, కృష్ణా జిల్లా, ఏపీ - 521301

ఆస్తి వివరములు :

శ్రీ సుంకర సత్యనారాయణ గారి పేరిట ఏ.పి. కృష్ణా జిల్లా, గుడివాడ, నాగవరప్పాడు, సమీప డి.నెం. 10-450-బి, ఆర్.ఎస్.నెం. 73/1బి వద్ద 353 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 2కి చెందిన స్థలము, **దక్షిణం :** రవికుమార్ గారి స్థలము, **పడమర :** గుడివాడ నుండి నూజివీడు వెళ్ళు రోడ్డు, **ఉత్తరం :** 9 అ॥ వెడల్పు దారి

రిజర్వుధర (రూ.) : 36,45,000/- ధరావత్తు ధర (రూ.) : రూ. 3,65,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://ebkray.in** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచి హెడ్ మొబైల్ నెం. **8897008810,** బ్రాంచి **Mail ID : ubin0555347@unionbankofindia.bank**లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత/సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 11-11-2024 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్,
ప్రదేశం : గుడివాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक / యూనియన్ బ్యాంక్

గుడివాడ బ్రాంచి (55340) 10-137, గ్రౌండ్ ఫ్లోర్, గుడివాడ- 521301

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము డిమాండ్ నోటీసు తేది : 02-02-2023 నాటికి **రూ. 10,72,778.39/-** (అక్షరాలా పది లక్షల డెబ్బై రెండు వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది రూపాయల ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్టులు & ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ** బ్రాంచి వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 29-11-2024**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఇ-వేలం తేది & సమయం : 29-11-2024, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు

1) ఋణగ్రహీత, తనఖాదారు / హామీదారుల వివరములు : 1) శ్రీ గోవు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు, తండ్రి : నాగేంద్రరావు గుప్త, 15-46-సి, పార్క్ గేటు ఎదురు, 15వ వార్డు, గుడివాడ (మం), కృష్ణా జిల్లా, ఏపి - 521301. **2) శ్రీ గోవు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు,** తండ్రి : నాగేంద్రరావు గుప్త, చంటి అపార్ట్‌మెంట్ ఫేస్-1, ఫ్లాట్ ఎస్-1, 2వ అంతస్తు, డి.నెం. 16/141-1, 16/142, గుడివాడ (మం) కృష్ణా జిల్లా, ఏపీ-521304. **3) శ్రీమతి గోవు అరుణ కుమారి శ్రీ గోవు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు (లేటు) గారికి చట్టపరమైన వారసులు :** భర్త శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు, కేరాఫ్ శ్రీ నివాస్ ప్రసాద్ బల్లా, డి.నెం. 1-3-25-5/7ఎ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏపి - 520012. **4) మిస్ గోవు పార్వతి గారికి సహజ సంరక్షకులు అయిన శ్రీమతి గోవు అరుణ కుమారి గారు, శ్రీ గోవు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు (లేటు) గారికి చట్టపరమైన వారసులు :** కేరాఫ్ శ్రీ నివాస్ ప్రసాద్ బల్లా, డి.నెం. 1-3-25-5/7ఎ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏపి - 520012. **5) మిస్ గోవు వైష్ణవి గారికి సహజ సంరక్షకులు అయిన శ్రీమతి గోవు అరుణకుమారి గారు, శ్రీ గోవు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు (లేటు) గారికి చట్టపరమైన వారసులు :** కేరాఫ్ శ్రీ నివాస్ ప్రసాద్ బల్లా, డి.నెం. 1-3-25-5/7ఎ, విద్యాధరపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏపి - 520012.

ఆస్తి వివరములు : గుడివాడ మున్సిపాలిటీ, సత్యనారాయణపురం, ఆర్.ఎస్.నెం. 134/2, డి.నెం. 16/141-1, 16/142, అసిస్‌మెంట్‌నెం. 1526720261 (పాత), కొత్త అసిస్‌మెంట్ నెం. 10680161513 వద్ద 783.1/2 చ॥గ॥ స్థలము నందలి 1/28వ వాటా = 28.33 చ॥గ॥లు మరియు 757 చ॥అ॥ లఫ్లింత్ ఏరియా, మరియు 161 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాతో చంటి అపార్ట్‌మెంట్స్, ఫేస్-1 నందు ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. ఎస్1. **ఆస్తికి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** ఫ్లాట్ నెం. ఎస్2, **పడమర :** నాదెళ్ళ పద్మ గారి ఫ్లాట్ నెం. ఎస్3 & కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

రిజర్వుధర : రూ. 11,70,000/- ధరావత్తు : రూ. 1,17,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://ebkray.in** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచి హెడ్ మొబైల్ నెం. **88970 08810,** బ్రాంచి **Mail ID :ubin0555347@unionbankofindia.bank**లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు /సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 11-11-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గుడివాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



చంపేస్తున్నాయ్!

» పిల్లలపై రెచ్చిపోతున్న గ్రామసింహాలు » రోడ్డుపైకి వెళ్లాలంటేనే భయపడిపోతున్న ప్రజలు

(పెనుగంచిప్రోలు, ఆంధ్రజ్యోతి)

గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలు పసిపిల్లల ప్రాణాలు తీసేస్తున్నాయి. అభం శుభం తెలియని చిన్నారులు ఆడుకునేందుకు వీధిలోకి వస్తే చాలు మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయి. రాత్రివేళల్లో ప్రజలు ఒంటరిగా వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ప్రతి వీధిలోనూ పదుల సంఖ్యలో కుక్కలు సంచరిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి.

సోమవారం కుక్కల దాడిలో రెండేళ్ల బాలుడు మృతి చెందడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటన ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు తుఫాన్ కాలనీలో అప్పటి వరకు ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిని వీధికుక్కలు వెంటాడి కరిచి చంపేశాయి. బాలతోటి గోపాలరావు-నాగమణి దంపతులకు ఎనిమిదేళ్ల తర్వాత ప్రేమ్‌కుమార్ పుట్టాడు. ఒక్కగానొక్క సంతానం కావటంతో తల్లిదండ్రులు అల్లారుముద్దుగా చూసుకుంటున్నారు. గోపాలరావు స్థానిక స్టేషన్ సెంటర్‌లో సెల్‌ఫోన్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. తల్లి నాగమణి వ్యవసాయ కూలీ. సోమవారం సాయంత్రం తల్లి ఇంట్లో ఉండగా, ప్రేమ్‌కుమార్ ఆడుకుంటూ రోడ్డుపైకి వచ్చాడు. అక్కడికి సమీపంలోనే గుంపులుగా ఉన్న వీధి కుక్కలు ప్రేమ్‌కుమార్‌ను సమీపంలోని ఖాళీ స్థలంలోకి లాక్కెళ్లి దాడి చేశాయి. అంతలో తల్లి వచ్చి కుమారుడు కోసం వెతుకుతుండగా, కుక్కల దాడిలో గాయపడి ఉన్న ప్రేమ్‌కుమార్‌ను అటుగా వెళుతున్న చర్చి ఫాదర్ గమనించాడు. అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న ప్రేమ్‌కుమార్‌ను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చూపించి పరిస్థితి విషయమించటంతో నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ప్రేమ్‌కుమార్ మృతిచెందాడు. ఒక్కగానొక్క కొడుకు మృతి ఆ తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని ప్రేమ్‌కుమార్ భౌతికకాయాన్ని చూసి భోరున విలపించారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఎం.ఎస్.కె.అర్జున్, వీఆర్వో చైతన్య వివరాలను నమోదు చేసుకున్నారు. బాలుడి మృతితో తుఫాన్ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి. ప్రేమ్‌కుమార్ భౌతికకాయానికి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మంగళవారం మధ్యాహ్నం తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడు భౌతికకాయాన్ని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ సందర్శించి నివాళులర్పించారు. ప్రేమ్‌కుమార్ భౌతికకాయానికి కుటుంబసభ్యులు, బంధువులు మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.



సోమవారం కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడు



మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

కాలనీవాసుల ఆందోళన

గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానిక పాత సినిమా హాలు సెంటర్‌లో తుఫాన్ కాలనీ వాసులు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. పంచాయతీ వారు ఇప్పటికైనా స్పందించి కుక్కల బెడదను నివారించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రేమ్‌కుమార్ తల్లిదండ్రులకు పెనుగంచిప్రోలుకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు, టీడీపీ నేత స్వామి మురళీకృష్ణ రూ.10 వేలు సాయమందించారు.



కొరియా బృందంతో సీఎం చంద్రబాబు

సమర్థ్ ప్రాజెక్టు ప్రారంభం

» సీఎం చంద్రబాబును కలిసిన కొరియా బృందం

వన్‌టౌన్/ఆటోనగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కొరియా సహకారంతో సుస్థిర సంస్థల పురోగతికి విజయవాడలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన సమర్థ్ ప్రాజెక్టును దక్షిణ కొరియా రాయబారి లింగ్‌సాంగ్ వూ మంగళవారం ప్రారంభించారు. ఆయన నేతృత్వంలోని ఆరుగురు కొరియన్ ప్రతినిధుల బృందం నగరంలోని అలీప్ పారిశ్రామిక వాడను సందర్శించి అనంతరం సీఎం చంద్రబాబు నాయుడును కలిసింది. ఆంధ్రప్రదేశ్‌లోని సంస్థలు కొరియా ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ ద్వారా నిధులు సమకూర్చటానికి సిద్ధమయ్యాయి. భారత, కొరియా ద్వైపాక్షిక సహకారం గురించి డైరెక్టర్ ఊచాన్ చాంగ్ మాట్లాడుతూ, ఇరు దేశాల సుస్థిర అభివృద్ధికి ఇది ఒక మైలురాయి అన్నారు. కోస్మే డైరెక్టర్ జెక్యోంగ్ లీ మాట్లాడుతూ, పరస్పర సహకారంతో సుస్థిర సంస్థల పురోగతికి తోడ్పడుతూ రెండు దేశాలను ప్రపంచ పటంలో ఉన్నత స్థానంలో నిలుపవచ్చన్నారు. ఒడిసా రాష్ట్ర ప్రతినిధులు ప్రభాకర్‌రావు, అన్వేషి రౌత్, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు నందినీ సవారియా, వైదేహి, చంద్రిమా చటర్జీ, డాక్టర్ పిడికిటి జ్యోతిరావు, కొరియా నిపుణులు జెడాంగ్ కాంగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రామగిరి బిజినెస్ సలహాదారు సాంగ్ గీ హాంగ్, డాక్టర్ బ్యాంకింగ్ డే చోయ్, అలీప్ సంస్థల అధ్యక్షురాలు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె.రమాదేవి, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు నిర్వహించిన వర్క్‌షాప్‌లో మహిళల సాధికారిత కోసం చేస్తున్న విభిన్న కార్యక్రమాల గురించి కొరియన్ ప్రతినిధుల బృందానికి రమాదేవి వివరించారు. భారత సుస్థిర సంస్థల ప్రోత్సాహక సంస్థ ముఖ్య సాంకేతిక సలహాదారు సుదీప్త భద్ర మాట్లాడుతూ, కొరియా సహకారంతో సుస్థిర సంస్థల పురోగతికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అలీప్ సంస్థ ద్వారా శిక్షణ పొందిన మహిళలు తయారుచేసిన వస్తువులను ప్రదర్శించారు.



పాండురంగస్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న మంత్రి రవీంద్ర

పాండురంగని ఉత్సవాలకు ఏర్పాట్లు

» పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి రవీంద్ర

మచిలీపట్నం టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఉత్సవాలను వైభవంగా జరుపుతున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం చిలకలపూడి పాండురంగస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంత్రి కుటుంబసమేతంగా ఆలయానికి విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక అర్చనల్లో మంత్రి రవీంద్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, జనసేన నేత బండి రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాండురంగస్వామి ఉత్సవాలకు పూర్వవైభవం కల్పిస్తున్నామన్నారు. బుధవారం స్వామి వారి రథోత్సవంలో నగర ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. కూటమి నేతలు పంచపర్వాల కాశీవిశ్వనాథం, పిప్పళ్ల కాంతారావు, రత్నారావు, లంకే శేషగిరి, కుంచేనాని, కొట్టి వెంకట్రావు పాల్గొన్నారు.



పవిత్ర సంగమం వద్ద కోతకు గురైన కృష్ణవేణమ్మ పాదుకలు

కార్తీక పౌర్ణమికి కానరాని ఏర్పాట్లు!

» సాగర తీరం వద్ద అధికారుల పర్యవేక్షణ కరవు

కోడూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 15వ తేదీన కార్తీక పౌర్ణమి వస్తున్నప్పటికీ హంసలదీవి సాగర తీరాన ఏర్పాట్లు కానరావటం లేదు. కార్తీక పౌర్ణమికి సుమారు 12 వేలమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారు. కృష్ణమ్మ సముద్రుడిలో కలిసే పవిత్ర పుణ్యక్షేత్రం వద్ద కార్తీక స్నానాలు ఆచరించేందుకు భక్తులు ఆసక్తి చూపుతారు. పవిత్ర సంగమం హంసలదీవి, కృష్ణా సంగమ ప్రదేశం, సముద్ర పరీవాహక ప్రాంతంలో భక్తులు స్నానాలు ఆచరించేందుకు కనీస ఏర్పాట్లపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. వైసీపీ ప్రభుత్వంలో సాగర తీరం వద్ద అభివృద్ధి, కనీస ఏర్పాట్లపై నాటి పాలకులు శ్రద్ధ చూడకపోవటంతో భవనాలు శిథిలావస్థకు చేరాయి. పవిత్ర సంగమం వద్ద కృష్ణవేణి పాదాలు కోతకు గురయ్యాయి. జల్లు స్నానాల ఏర్పాట్లు చేయకపోవడంతో అధికారులపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం హంసలదీవి సంగమ ప్రదేశాన్ని డేంజర్ జోన్‌గా చిత్రీకరించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సాగర తీరం వద్ద మరుగుదొడ్లు ఎప్పుడూ తాళాలు వేసే ఉంటున్నాయి. డాల్ఫిన్ భవనాన్ని వదిలేశారు. సముద్ర తీరానికి వెళ్లే రోడ్డు మార్గానికి కనీస మరమ్మతులు లేవు. కార్తీక పౌర్ణమికి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.

దైన్యస్థితిలో గురుకుల పాఠశాల

» అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య నిర్వహణ
» ప్రశ్నించిన విద్యార్థినులపై ఉపాధ్యాయుల జులుం
» మరుగుదొడ్లు శుభ్రం చేయాలని హుకుం
» ఎక్కడి చెత్త అక్కడే.. ప్రిన్సిపాల్ నిర్లక్ష్య ప్రవర్తన
» పిల్లల పరిస్థితిపై తల్లిదండ్రుల ఆందోళన



సింక్‌లో పేరుకుపోయిన ఆహార వ్యర్థాలు

పేదల పిల్లలంటే అందరికీ అలుసే.. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లో చదువుకునేందుకు వచ్చే వారిపై అక్కడి సిబ్బంది తీరు అమానుషం. అపరిశుభ్ర వాతావరణంలో పిల్లలను ఉంచుతారా అని విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బందిని నిలదీస్తున్నారు.

(గుడివాడ/గుడివాడరూరల్ ఆంధ్రజ్యోతి)

గుడివాడ మండలం మోటూరులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల ఆది నుంచి వివాదాలకు కేంద్రంగా నిలిచింది. పాఠశాలలో కనీస వసతులు లేవని.. మరుగుదొడ్లు కంపుకొడుతున్నాయని.. భోజనంలో పురుగులు వస్తున్నాయని.. మరుగుదొడ్లకు తలుపులు లేవని, ఆవరణలో చెత్తను తొలగించాలని.. ట్యాప్‌లో నీళ్లు రావడం లేదని.. ఇలాంటి సమస్య ఏదైనా చెబితే వారి పరిస్థితి అంతే. ప్రశ్నించిన వారే మరుగుదొడ్లను కడగాలి. పై అంతస్తుకు నీటిని తీసుకువెళ్లాలి. 100 గుంజీలు తీయాలి. ఈ శిక్షలను ఇక్కడి విద్యార్థునులపై అమానుషంగా అమలుచేస్తుంటారు. పిల్లల పట్ల ప్రిన్సిపాల్ సహా ఉపాధ్యాయులు క్రూరంగా ప్రవర్తిస్తారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పిల్లలను చూసేందుకు వచ్చిన తల్లిదండ్రులకు బాధలు చెప్పుకుంటే ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు వారిపై విరుచుకుపడతారు. సమస్యలను పరిష్కరించకుండా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యధోరణిగా వ్యవహరిస్తున్నారు. ఏదైనా దుర్ఘటనలు జరిగినప్పుడు మాత్రం హడావుడి చేయడం, సమస్యను పక్కదారి పట్టించి చేతులు దులుపుకోవడం ఇక్కడ పరిపాటిగా మారింది.

రాష్ట్ర ప్రభుత్వం బాలికా విద్యను ప్రోత్సహిస్తూ వారి కోసం ప్రత్యేకంగా వసతిగృహాలు, గురుకులాలను ఏర్పాటు చేసింది. అక్కడ మౌలిక వసతులను కల్పించి ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన విద్యాబోధన ఉండాలని ఏర్పాట్లు చేసింది. ఇదే క్రమంలో మోటూరులో బాలికల గురుకుల పాఠశాల ప్రారంభించింది.

ఎక్కడ చూసినా చెత్తే..

గురుకుల పాఠశాలలో ఎక్కడ చూసినా చెత్త దర్శనమిస్తున్నది. అపరిశుభ్ర వాతావరణంతో విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురువుతున్నారు. వంటశాల, షింక్‌లలో ఆహార వ్యర్థాలను తొలగించకపోవడంతో డైనింగ్ హాల్ కంపుకొడుతోంది. మరుగుదొడ్ల పరిస్థితి మరీ దారుణం.. తలుపులు లేక తీవ్ర దుర్గంధంతో విద్యార్థినులు బెంబేలెత్తిపోతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడంతో మరుగుదొడ్లను పిల్లలతోనే కడిగిస్తున్నారు. పాఠశాల తరగతి, వసతి గదుల వద్ద పెద్దఎత్తున చెత్త దర్శనమిస్తున్నది. ఆహారంలో పురుగులు వస్తున్నాయని చెబితే ఎవరికీ రాని పురుగులు నీకే వచ్చాయా.. అంటూ పిల్లలను గదమాయిస్తుండటంతో చేసేది లేక నోరు కట్టేసుకుంటున్నారు.

● నోరు తెరిచి అడిగితే ఆ శిక్షలే వేరు..

తాగునీరు రావడం లేదంటే ఫిర్యాదు చేసిన వారే నీళ్లను మోసుకువెళ్లాలి. పాఠశాలలో విద్యార్థినులపై జరుగుతున్న దాష్టీకాలను బయటకు చెబితే వీపు విమానం మోగుతుంది. కనీసం తమ అవస్థలను తల్లిదండ్రులకు కూడా చెప్పుకోవడానికి వీలు లేదు. చెబితే ఉపాధ్యాయులే శిక్షలు అమలు చేస్తుంటారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కనీస వసతులు లేవని అడిగినందుకు 100గుంజీల శిక్షను విధించినట్టు భోరున విలపించారు. విద్య బాగానే ఉన్నా ఉపాధ్యాయులు విధించే శిక్షలను తట్టుకోలేకపోతున్నామని కన్నీటిపర్యాంతమవుతున్నారు.

● గుడివాడ నుంచి ఉపాధ్యాయులు..

నిబంధనల ప్రకారం తప్పనిసరిగా ఉపాధ్యాయులు గురుకులంలోనే నివాసముండాలి. కానీ ఇక్కడ ఎవరూ పాటించడం లేదు. అధిక శాతం ఉపాధ్యాయులు గుడివాడ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. పాఠశాలపై పర్యవేక్షణ కొరవడటంతో ఎవరికి వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

● మిగిలిన ఆహారాన్ని అమ్మేస్తున్నారు!

గురుకులంలో పిల్లలు తినగా మిగిలిన ఆహారాన్ని సైతం అమ్ముకుంటున్నట్టు సమాచారం. వీటిని తీసుకువెళ్లేందుకు శేరీగొల్లేపల్లికి చెందిన చేపలచెరువు రైతు ప్రతి నెల రూ.30వేలు చెల్లిస్తున్నట్టు గ్రామంలో గుసగుసలు వినవస్తున్నాయి.

● తల్లిదండ్రుల ఆగ్రహం

గురుకులంలో గత ఆదివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. తమ పిల్లలు పడుతున్న బాధలు, కష్టాలు తెలుసుకుని వారిలో ఆవేశం కట్టలు తెంచుకుంది. ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులను నిలదీశారు. తమ పిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తారా అని నిలదీశారు. కొందరు అక్కడి మరుగుదొడ్ల పరిస్థితి, అపరిశుభ్ర వాతావరణాన్ని సెల్‌ఫోన్లలో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. అయిన పరిస్థితిలో మార్పు రాలేదు.

● విద్యాశాఖ అధికారుల తనిఖీలు..

సామాజిక మాధ్యమాల ద్వారా దారుణాలను తెలుసుకున్న విద్యాశాఖాధికారులు మోటూరు గురుకులానికి వెళ్లి తనిఖీలు చేపట్టారు. అక్కడి పరిస్థితులు, పిల్లల అవస్థలను చూసి అవాక్కయ్యారు. అపరిశుభ్ర వాతావరణంలో తమ చిన్నారులు రోగాల బారినపడే ప్రమాదముందని గుర్తించారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తనిఖీలకు వచ్చిన ఎంఈవోలు విజయ్, బాలాజీలు తెలిపారు.

● ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదు..

- పేరెంట్స్ కమిటీ చైర్మన్ మొవ్వ అనీల్

గురుకులంలో అపరిశుభ్ర వాతావరణంపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. తరచు పిల్లలు జ్వరాల బారిన పడుతున్నారు. ఆహార వ్యర్థాలను నాలుగు రోజులుగా తొలగించడంలేదు. అధికారులు తక్షణమే బాధ్యులపై చర్యలు చేపట్టాలి.



పాఠశాల ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త



లోపలున్న చెత్తపై ఆరా తీస్తున్న అధికారులు



వంటశాలలో తనిఖీలు చేస్తున్న అధికారులు



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న అధికారులు

బస్టాండ్‌లో.. సమస్యల తిష్ట!

» బస్‌స్టేషన్‌లో కానరాని వసతులు
» ప్రయాణికులకు తప్పని అవస్థలు
» ఆధునికీకరణ పేరుతో వైసీపీ పాలకుల నిర్లక్ష్యం
» కూటమి ప్రభుత్వంలో పూర్వ వైభవం తెస్తాం : వర్ల రాజా

టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావు మానస పుత్రికగా.. ఎంతో ముందుచూపుతో ఆయన స్వంత మండల కేంద్రం పామర్రులో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్టాండ్ నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రయాణికులకు ఎంతగానో సేవలందించింది. కాలక్రమంలో బస్టాండ్‌ను పట్టించుకునే నాథుడు లేక ఎంతో చరిత్రగల పామర్రు బస్టాండ్ రూపు కోల్పోయి.. పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది.



అసంపూర్తిగా బస్టాండ్ ఆధునీకరణ పనులు

(పామర్రు, ఆంధ్రజ్యోతి)

రెండు జాతీయ రహదారుల మధ్య జంక్షన్‌లో నాడు మహనీయుడు ఎన్టీఆర్ బస్ స్టేషన్‌కు 1984లో శంకుస్థాపన చేసి 1986 మార్చి 15న ప్రజలకు అంకితమిచ్చారు. నాటి నుంచి ప్రయాణికులతో నిత్యం ఎంతో రద్దీగా ఉండే బస్‌స్టేషన్.. ప్రస్తుతం కనీస వసతుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. ప్రయాణికులకు కనీసం మరుగుదొడ్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆధునికీకరణ పేరుతో సుమారు 20 మరుగుదొడ్లను అధికారులు కూల్చివేసి వాటి స్థానంలో తాత్కాలికంగా రేకులతో నిర్మించినా ఇప్పటికీ ప్రయాణికులకు అందుబాటులోకి రాలేదు. తాగునీటి సౌకర్యం కూడా లేదు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం స్పందించి దివంగత ముఖ్యమంత్రి స్వంత మండల కేంద్రంలోని బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల ఇబ్బందులను పరిష్కరించి పూర్వవైభవం తీసుకురావాలని కోరుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆధునీకరణ పేరుతో కోట్లాది రూపాయల దుర్వినియోగంపై విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



1984లో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన శిలాఫలాకం

పూర్వ వైభవం తెస్తాం

ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా

పామర్రు బస్‌స్టేషన్‌కు పూర్వవైభవం తెచ్చేలా ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణతో ఇప్పటికే చర్చించాం. ఈ విషయంపై అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతా. ఆధుకినీకరణపేరుతో గత వైసీపీ పాలకుల అవినీతిపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఫ్లైఓవర్‌కు రూ.700 కోట్లు!

(5వ పేజీ తరువాయి)

దీని భారాన్ని భరించే అవకాశం కనిపిస్తోంది.

రామవరప్పాడు నుంచి వదిలేయటం సరికాదు

రామవరప్పాడు రింగ్ రోడ్డు వరకు ప్రస్తుతం మెట్రో అలైన్‌మెంట్ వస్తోంది.. అక్కడి నుంచే డబుల్ డెక్కర్ గురించి ఆలోచిస్తామనటం సరికాదు. భవిష్యత్తులో ఏలూరు రోడ్డు, బందరు రోడ్డు కారిడార్లను ఎన్‌హెచ్ - 16 మీద అనుసంధానించాల్సిన పరిస్థితులు తలెత్తుతాయి. అప్పుడేం చేస్తారు? ఈ లోపు నిడమానూరు ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగిపోతుంది. అప్పుడు ఎలా అనుసంధానం చేస్తారు ? ఈ ప్రశ్నలను దృష్టిలో ఉంచుకుని మొత్తం ఏడు కిలోమీటర్ల మేర కూడా డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌కు ప్రతిపాదించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి మహానాడు జంక్షన్ వరకు కూడా ఈ ఫ్లై ఓవర్ ఉంటుంది. ఇక్కడి వరకు డబుల్ డెక్కర్ పొడిగించకపోతే.. భవిష్యత్తులో పక్కగా వేయాల్సి వస్తుంది. సర్వీసు రోడ్డులో వేయలేరు కాబట్టి గ్రీన్ బెల్ట్‌లోకి తీసుకు వెళ్లాల్సి వస్తుంది. అది కూడా మహానాడు జంక్షన్ వరకు మాత్రమే చేయగలరు. మహానాడు జంక్షన్ నుంచి మళ్లీ సెంట్రల్ డివైడర్ మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. ఎందుకంటే రెండు వైపులా బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్లు ఉంటాయి. రామవరప్పాడు రింగ్ నుంచి మహానాడు జంక్షన్ వరకు అలైన్‌మెంట్ దారితప్పినట్టుగా ఉంటుంది. దీనిని కూడా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు పరిగణనలోకి తీసుకుని తుది అంచనాలు తయారు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బూడిదతో కాసుల వేట

(5వ పేజీ తరువాయి)

ఎత్తులో ఎకరం భూమిలో పెద్ద ఎత్తున్న బూడిదను అక్రమంగా డంప్ చేసి 200 మిషన్ పెట్టి అక్రమంగా పగలు, రాత్రి తేడా లేకుండా వ్యాపారం సాగిస్తున్నారు.

వరదలను వరంగా మార్చుకుని..

మూడు మాసాల కిందట బుడమేరు, కృష్ణానదికి వచ్చిన వరదలు సైతం బూడిద అక్రమార్కులకు వరంలా మారాయి. ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం మండలాల్లో ఉన్న ఇటుక బట్టీల్లో నిల్వ ఉంచిన బూడిద మొత్తం వరదలకు కొట్టుకుపోయింది. దీంతో ఇటుకల తయారీకి బూడిద లేక బట్టీల నిర్వాహకులు అల్లాడిపోతున్నారు. దీంతో బూడిద రవాణా చేసే వారు ఎంత చెబితే అంతకు బూడిదను కొనుక్కోవాల్సి వస్తుందని పలువురు బట్టీల నిర్వాహకులు వాపోతున్నారు.

వాయు కాలుష్యం కోరల్లో పచ్చని పల్లెలు

ఇలా డంపింగ్ పెట్టిన బూడద పెద్ద ఎత్తున గాలికి లేచి సమీపంలో ఉన్న ఊళ్ల మీద పడుతుందని ఆయా గ్రామాల ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇక డంపింగ్ యార్డ్‌ల పక్కన ఉన్న పంట పొలాలు బూడిదతో దెబ్బంతింటున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొగ మంచుతో పాటు పైకి లేస్తున్న బూడిద కలిసిపోయి తీవ్రమైన వాయు కాలుష్యంగా మారడంతో జనం అల్లాడిపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, ఎన్టీటీపీఎస్ యాజమాన్యం స్పందించి బూడిదను అక్రమంగా డంపింగ్ చేసి సొమ్ములు చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వెంటనే చర్యలు చేపడతాం

- వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ఇబ్రహీంపట్నం

బూడిద అక్రమ నిల్వలపై దాడులు చేసి చర్యలు తీసుకుంటాం. వెంటనే ఆయా వీఆర్వోలకు ఆదేశాలు ఇచ్చి అక్రమంగా నిల్వ ఉంచిన బూడిదను సీజ్ చేయిస్తాం. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదు.

కార్పొరేషన్లలో కూటమి నేతలకు స్థానం

మచిలీపట్నం, నవంబరు12(ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన కూటమి నేతలను కార్పొరేషన్ సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. కళింగ కార్పొరేషన్ సభ్యుడిగా గుడివాడకు చెందిన మజ్జాడ నాగరాజు(టీడీపీ)ను నియమించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ సభ్యుడిగా మచిలీపట్నం నియోజకవర్గానికి చెందిన మోటమర్రి వెంకటబాబాప్రసాద్(టీడీపీ), గుడివాడ నియోజకవర్గానికి చెందిన గోకవరపు వెంకట్(టీడీపీ), ఎన్టీఆర్‌జిల్లా నందిగామ నియోజకవర్గానికి చెందిన ఏచూరి రామకృష్ణ(టీడీపీ)లను నియమించారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ సభ్యులుగా పెనమలూరు నియోజకవర్గానికి చెందిన పీతా గోపిచంద్(టీడీపీ), తిరుమలశెట్టి చంద్రమౌళి(జనసేన), ఒడుగు తులసీరావు(టీడీపీ)లను నియమించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(హో.లో)
బ్రాయిలర్ బర్డ్	119,128, 139
చికెన్ విత్ స్కిన్	224
చికెన్ స్కిన్‌లెస్	224



నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 535

అభయాంజనేయస్వామి ఆలయంలో భక్తుల సందడి



హనుమాన్‌జంక్షన్, నవంబరు 12(ఆంధ్ర జ్యోతి) : స్థానిక అభయాంజనేయస్వామి ఆలయం మంగళవారం భక్తులతో సందడిగా మారింది. స్వామి వారికి ప్రీతికరమైన మంగళవారం విశిష్టతో పాటు కార్తీకమాసం కావ డంతో భక్తులు స్వామి వారి దర్శనం కోసం అధిక సంఖ్యలో క్యూకట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు మారేపల్లి సీతా రామానుజాచార్యులు స్వామి వారికి ఘనంగా అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.

అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్!

- పోలీసుల హెచ్చరికలు బేఖాతర్
- కాటూరు రోడ్డులోని ద్విచక్రవాహనాల పార్కింగ్‌లో కార్లు, ఆటోలు, వ్యాన్‌లు
- ఇబ్బందిపడుతున్న స్థానికులు, పాదచారులు



ప్రధాన సెంటర్ సర్కిల్ వద్ద బందరు రోడ్డుపై అడ్డదిడ్డంగా ఆటోలు

(ఉయ్యూరు - ఆంధ్రజ్యోతి)

ఉయ్యూరు పట్టణ రహదారుల్లో అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్‌తో ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధాన సెంటర్ సర్కిల్ నుంచి బస్టాండ్ వెళ్లేరోడ్డు, కాటూరు రోడ్డు, విజయవాడ రోడ్డు, బస్టాండ్ సెంటర్, పాతస్టేట్ బ్యాంక్ రోడ్డులో ఎక్కడపడితే అక్కడ నడిరోడ్డుపై ఆటోలు, ఇతర వాహనాలు నిలుపడం వల్ల తరచూ ట్రాఫిక్ అంతరాయంతో పాటు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. కాటూరు రోడ్డు మధ్యలో సెంట్రల్ పార్కింగ్‌లో కేవలం ద్విచక్రవాహనాలు నిలిపేందుకు అనుమతి ఉందని పాసింజర్ ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు నిలిపి నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమాన, వాహనాలు సీజ్ చేస్తామని పోలీసులు హెచ్చరిక చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇదే రోడ్డులో ఇరువైపులా, మధ్యలో ద్విచక్రవాహనాలతో పాటు పెద్ద వాహనాలు, రింగ్ సెంటర్ నుంచి శ్రీనివాస థియేటర్ వరకు నిలపడంతో వాహనాలు తప్పుకునే అవకాశం లేక అనునిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. విజయవాడ రోడ్డులో బస్టాప్‌ను ఆక్రమించి పొడవునా ఆటోలు నిలుపుతున్నారు. దీంతో బస్‌లు నిలిపే స్థలం లేక శివాలయం రోడ్డు వరకు ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ట్రాఫిక్ నిలిచిపోతుంది. రింగ్ సమీపాన పూలకొట్ల వద్ద పామర్రు, పమిడి ముక్కల వైపు వెళ్లే ఆటోలు పోలీసు హెచ్చరిక బోర్డులు వద్దనే నిలుపుతున్నా చర్యలు తీసుకున్న ఆచూకి లేదు. పాత స్టేట్ బ్యాంక్‌రోడ్డు మార్కెట్ సెంటర్ వద్ద రెండు మూడు వరుసల్లో ఆటోలు నిలిపి ప్రయాణికుల కోసం వేచి చూడటంతో మార్కెట్, పాతస్టేట్‌బ్యాంక్ వైపు వెళ్లేవారికి అసౌకర్యం కలుగుతుంది. బస్టాండ్ సెంటర్‌లో ఇన్‌గేట్ ఎదురుగా బస్సులు వెళ్లే వీలు లేకుండా రెండుమూడు వరుసల్లో ఆటోలు నిలుపుతు న్నారు. దీంతో బస్టాండ్, కేసీపీ వైపు వెళ్లేవారు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



కాటూరు రోడ్డు మధ్యలో పోలీసుల నిబంధనల హెచ్చరిక బోర్డు వద్ద నిలిపిన వాహనాలు

గ్రావెల్ లారీలు పట్టివేత

హనుమాన్‌జంక్షన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : సరైన భద్రతా ఏర్పాట్లు చేయకుండా రవాణా చేస్తున్న రెండు గ్రావెల్ టిప్పర్లను బాపులపాడు తహసీల్దార్ నాగ భూషణం సోమవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం చిల్లబోయినపల్లి గ్రామం నుంచి కాత్రేనిపాడు, బాపులపాడు మండలం కొయ్యూరు, బొమ్ములూరు గ్రామాలు మీదుగా గుడివాడ రవాణా చేస్తున్న గ్రావెల్ లారీలను పెరికీడు వద్ద గ్రామ వీఆర్వోలు అదుపులోకి తీసుకున్నారు. వాహనాలను జంక్షన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

బాలికా వికాసంపై అవగాహన

ఉంగుటూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : టీనేజ్ దశలో శారీరకంగా జరిగే మార్పుల పట్ల బాలికలు అవగాహన కలిగి వుండి, సమాజంలో ఎదురయ్యే సమస్యలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొవాలని ఐసీపీఎస్ పీవో(ఎన్ఐసీ) వి.ప్రశాంతి సూచించారు. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ సర్వీస్(ఐసీపీఎస్),ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీస్(ఐసీడీఎస్)సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఆత్కూరు జడ్పీ హైస్కూల్‌లో కిషోర బాలికల వికాసం, పిల్లల దత్తతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి సత్య, సోషల్‌వర్కర్ ప్రేమలత, ఐసీడీఎస్ సూపర్వైజర్ బి.పద్మాదేవి, పాఠశాల హెచ్‌ఎం కేవీవీటీకే సుధాకర్ పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయుడు ఇమాంకు సత్కారం

గన్నవరం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముస్తాబాద నవభారత్ హైస్కూల్ కరస్పాండెంట్ షేక్ ఇమాంను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన సభలో ఘనంగా సత్కరించారు. మంగళవారం పాఠశాలలో సత్కారం అందుకున్న ఇమాంతో పాటు ప్రిన్సిపాల్ జాకీరా సుల్తానాలను దుశ్శాలువ, గజమాలతో సన్మానించారు. ఉపాధ్యాయులు షేక్ హసీనా, జయశ్రీ, విజ యలక్ష్మి, సునీత, కరుణ, కౌసర్, దీపిక సత్కరించగా, తల్లిదండ్రులు అభినందించారు.

అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కమిటీ డైరెక్టర్‌గా పీతా గోపీచంద్



పీతా గోపీచంద్

పెనమలూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కమిటీ డైరెక్టర్‌గా పెనమలూరు టీడీపీ నాయకులు పీతా గోపీచంద్ నియమితులయ్యారు. గత కొన్నేళ్లుగా పార్టీ అభివృద్ధి, పటిష్టత కోసం గోపీచంద్ చేసిన సేవలకు గుర్తుగా డైరెక్టర్ పదవిని కేటాయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. గోపీచంద్‌ను ఎమ్మెల్యే బోడె ప్రసాద్, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు అభినందించారు.

సీపీఎం మండల కార్యదర్శిగా తాడంకి నరేష్ ఎన్నిక

కంకిపాడు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం మండల కార్య దర్శిగా తాడంకి నరేష్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని జగన్నా ధపురంలో మంగళవారం జరిగిన పార్టీ ఆరవ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వై. నరసింహరావు నరేష్‌ను పేరును ప్రకటించారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన పార్టీ జిల్లా కార్యదర్శి వై. నరసింహరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పంచకర్ల రంగారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

న్యుమోనియా వైద్యశిబిరం

ఉయ్యూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : లయన్స్‌క్లబ్, ప్రజ్ఞచెస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళారం న్యుమోనియా వ్యాధి నిర్ధారణ వైద్యశిబిరం నిర్వహించారు. కాటూరు రోడ్డు ప్రజ్ఞా హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో ఊపిరితిత్తులు, శ్వాసకు సంబంధించిన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించి వైద్యసేవలందించారు. డాక్టర్ కె. కృపాసాగర్ వైద్యసేవలందించగా, క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ, కార్యదర్శి రాంబాబు, ప్రతినిధులు నల్లా శ్రీనివాసరావు, హసన్ అహ్మద్ తదితరులు పాల్గొని సేవలందించారు.

మరకత లింగానికి ఘనంగా గ్రామోత్సవం

హనుమాన్‌జంక్షన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : బాపులపాడులో నూతనంగా నిర్మించిన శ్రీశైల మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈ నెల 20న ప్రతిష్ఠించనున్న బ్రహ్మసూత్ర మర కత లింగానికి సోమవారం నుంచి గ్రామోత్సవం నిర్వహిస్తున్నారు. మంగళవారం బాపులపాడు, ఏపూరు, అప్పనవీడు గ్రామాల్లో మరకత లింగంతో పాటు ఆలయంలో ప్రతిష్ఠించనున్న పలు దేవతా మూర్తులను కూడా ఊరేగించారు.

రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే బోడె ప్రసాద్



సాయిపురంలో రోడ్డు నిర్మాణానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు / ఉయ్యూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : లోటు బడ్జెట్‌లో ఉన్నా రాష్ట్రంలో రోడ్ల బాగుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మంగళవారం పోరంకి సీతాపురం రోడ్డు నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయని, కూటమి ప్రభుత్వంలో ఎంత ఖర్చయినా రోడ్లకు మరమ్మతులు, కొత్త రోడ్లు వేసి తీరతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త ముప్పా రాజా, టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, చనుమోలు శ్రీనివాస్, తుమ్మలపల్లి హరికృష్ణ, కుర్రా నరేంద్ర, మున్నంగి అర్జునారెడ్డి, వల్లభనేని రణధీర్, నాగభూషణం, ముసునూరు సురేష్, కడియాల రాధాకృష్ణరాజు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చి పనులు ప్రారంభించామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. రూ. 2.80 కోట్ల నిధులతో ముదునూరు-ఎగినపాడు వయా సాయిపురం ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి బోడె ప్రసాద్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలకు వెళ్లే రోడ్లతో పాటు, అంతర్గత రోడ్లు సైతం అధ్వానస్థితికి చేరుకున్నాయని, రోడ్డన్నీ గుంతలమయంగా తయారై ప్రజలు ఇబ్బందుల పాలయ్యారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. సాయిపురం సర్పంచ్ జాన్‌బాషా, జబర్లపూడి సర్పంచ్ సూరపనేని ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, ఉయ్యూరు చైర్మన్ సత్యనారాయణ, టీడీపీ నాయకుడు జ్ఞానశేఖర్, జనసేన సమన్వయకర్త ముప్పా రాజా తదితరులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

కంకిపాడు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. కంకిపాడు మండలంలోని మంతెన గ్రామానికి చెందిన పెండ్యాల దొరబాబు అన్నా క్యాంటీన్‌కు రూ. 10 వేలు ఆర్థికసాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ల ద్వారా అనేక మంది పేదలకు కడుపు నిండా అన్నం లభిస్తోందన్నారు. రానున్న రోజుల్లో కంకిపాడులోనూ అన్న క్యాంటీన్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చెంచుల కాలనీలో నిత్యావసరాల కిట్ల పంపిణీ



ఆహార కిట్లను అందిస్తున్న తహసీల్దార్ గోపాలకృష్ణ, సంస్థ ప్రతినిధులు

పెనమలూరు, నవంబరు12 (ఆంధ్రజ్యోతి) : నెస్లే ఇండియా, జేసీఐ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నిత్యావసరాల కిట్లను పంపిణీ చేశారు. ఇటీవల వరదల కారణంగా పెనమలూరు, పోరంకి చెంచుల కాలనీలోకి నీరు చేరి పలు ఇబ్బందులు పడ్డారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రెండోసారి సరుకులు పంపిణీ చేసినట్లు కంపెనీ ప్రతినిధులు నెస్లే మేనేజర్ వసీం అహ్మద్, జేసీఐ కో-ఆర్డినేటరు కామిశెట్టి ప్రమోద్‌కుమార్‌లు తెలిపారు. తహశీల్దారు గోపాలకృష్ణ, టీడీపీ నాయకులు మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్ ప్రసాద్, తోటకూర ఉదయభాస్కర్, షేక్ సైదులు, కిలారు శ్రీనివాస్, షేక్ సుభాని పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలి: సీపీఎం

గన్నవరం/ ఉంగుటూరు/ ఉయ్యూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న నిత్యవసరాల ధరలను తగ్గించాలని, ఇసుకను అందరికీ అందుబాటులోకితేవాలని సీపీఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం ప్రజాపోరుపై ప్రచారం నిర్వహించారు. ఈ సమస్యలపై 14వ తేదీన తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందని అందరు రావాలని కోరారు. సూరగాని సాంబశివరావు, మిరపా నాగేశ్వరరావు, బెజవాడ తాతబ్బాయి, కైలే ఏసుదాసు, బత్తుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- మండలంలోని తేలప్రోలు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన నాయకులు ప్రజాసమస్యలపై ముద్రించిన కరపత్రాలను స్థానిక ప్రజలకు పంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు అజ్మీర్ వెంకటేశ్వరరావు మాగంటి సాంబశివరావు, భీమవరపు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
- రాష్ట్రంలో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని ధరలు పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పెను భారం పడిందని సీపీఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేశ్ ఆరోపించారు. ప్రజాపోరులో భాగంగా ధరలు అదుపు చేయాలని కోరుతూ 15వ వార్డులో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు.



గన్నవరంలో ప్రజాపోరు కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీపీఎం నాయకులు



గండిగుంట బాబా మందిరంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

ఉయ్యూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాస శుద్ధఏకాదశి పురస్కరించుకుని గండిగుంట బైపాస్‌లోని సాయిబాబా మందిరం ఆవరణలో మంగళవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గండిగుంట, ఉయ్యూరు, పరిసర గ్రామాల నుంచి 150మంది దంపతులు వ్రతంలో పాల్గొన్నారు. దేవస్థానం సొసైటీ కమిటీ సభ్యులు బొప్పిడి ఉషా రామకృష్ణ దంపతులు మహిళలకు చీర, పసుపు కుంకుమ అందజేశారు.

లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో..

హనుమాన్‌జంక్షన్ : స్థానిక నూజివీడు రోడ్డులోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం సామూహిక వేంకటేశ్వరస్వామివ్రతం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు వ్రతంను నిర్వహించారు.


భగవద్గీతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి

కంకిపాడు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు భగవద్గీతపై అవగాహన కలిగి ఉండాలని లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మద్దుల గోవిందరావు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం విజయవాడ అందజేసిన భగవద్గీత పుస్తకాలను మంగళవారం ఆయన కంకిపాడు జడ్పీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే దైవ భక్తి, దేశ భక్తిపై అవగాహన కల్పించాల్సిన అవసరముందని, విద్యార్థులు సైతం ప్రతి రోజు గంటసేపు ఈ భగవద్గీతను చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిళ్లా ఆంజనేయులు, మద్దుల యుగంధర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అసత్య కథనాలపై చర్యలు తీసుకోవాలి

కంకిపాడు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : తనపై సోషల్ మీడియాలో అసత్య కథనాలు ప్రచురించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కంకిపాడు పోలీసు స్టేషన్‌లో మంగళవారం టీడీపీ, జనసేన పార్టీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయ కర్త ముప్పా రాజా ఫిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన ఓ ఘటనలో తనపై సోషల్ మీడియాలో నిప్పురవ్వల అడ్మిన్ కోనా కిషోర్‌తో పాటు ప్రదీప్ అనే వ్యక్తి అసత్య పోస్టులు పెట్టారంటూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి. సందీప్ తెలిపారు.

విజయవాడ : జయరామ్	మచిలీపట్నం : రేవతి పిక్చర్‌ప్యాలెస్
విజయవాడ : జీ3రాజ్‌యువరాజ్	మచిలీపట్నం : PVR వరం సెంట్రల్ మాల్
విజయవాడ : ఊర్వశి INOX	గుడివాడ : ABR కాంప్లెక్స్
విజయవాడ : మిరాజ్ సినిమాస్	గుడివాడ : భాస్కర్
ఎం.జి.రోడ్డు: లైలా INOX	నందిగామ : మయూరి
లబ్బీపేట : పీవీపీసినీపోలీస్	జగ్గయ్యపేట: శ్రీఅలంకార్ సినిమాస్
లబ్బీపేట : పీవీఆర్‌సినిమాస్	మైలవరం : నారాయణ థియేటర్
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	తిరువూరు : శ్రీకృష్ణాటాకీస్
పటమట : LEPL INOX	విస్సన్నపేట : వెంకటేశ్వర
అశోక్‌నగర్ : పవర్ 1 సినీపోలీస్	
వన్‌టౌన్ : సాయిరామ్ స్క్రీన్స్	
పాయకాపురం : రవీంద్రసినిమాస్	
కానూరు : శ్రీవిజయలక్ష్మి	
పోరంకి : బాలాజీ సినివిల్లా	
ఉయ్యూరు : దీపక్ మహల్	
పామర్రు : గగన్‌మహల్	
చల్లపల్లి : కోమల	
అవనిగడ్డ : రామకృష్ణ	
పెడన : శ్రీకృష్ణతులసి	
కైకలూరు : మాగంటి థియేటర్	
నూజివీడు : ద్వారక కాంప్లెక్స్	
ఇబ్రహీంపట్నం : బాలాజీ ఐకానియా	
కొండపల్లి : శివకృష్ణ	
కంచికచర్ల : శ్రీనివాస మహల్	



ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-194339

» బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి. ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును స్పాట్ క్యాష్. (100% జెన్యూన్) సంప్ర. సెల్ : 945 945 3338.
AJB-194336

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-194100

» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా DEGREE, P.G, MBA, MCA, AUTHORIZED STUDY & EXAM CENTER. డైరెక్ట్ 10th, ఒకే సం.లో ఇంటర్. భవ్య అకాడమి (Since : 2001) : 97053 35678.
AJB-119

FOR SALE

» విజయవాడ పైపులరోడ్డు వాంబే కాలనీ దగ్గరలో గృహప్రవేశానికి సిద్ధంగా 125 చ.గలలో న్యూ 3 ఫ్లోర్ల బిల్డింగ్ మరియు 2 BHK ఫ్లాట్ ప్రశాంతి కాలనీ రోడ్ నెం.2లో అమ్మకం ✆ 80746 23884, 83176 37676
AJB -194364

పొలం అమ్మకము

» మొవ్వ మండలం, పెదసనగల్లు గ్రామంలో మెయిన్ కాలువను ఆనుకొని 5 ఎకరాల 70 సెంట్లు మాగాణి పొలము బోరు సౌకర్యముతో అమ్మబడును. సంప్ర: 90320 84418
AJB -194121

TO - LET

» విజయవాడ, అటోనగర్‌లో 3,4 రోడ్డులలో షాపులు అద్దెకు కలవు. బిర్యానీ, భోజనం, టిఫిన్ సెక్షన్‌కు పనికివచ్చే షాపులు కూడా అద్దెకు ఉన్నవి. సంప్ర. సెల్ : 96181 26161
AJB - 194278

PLOT FOR SALE

» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి మీ, బందరు రోడ్డు, నున్న నూజీవీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర. 90328 90357.
AJB -102

CHANGE OF NAME

» I Chunduru Sai Priya (Old name) D/o. Srinu, I have changed my name as KATAMNENI SAI PRIYA (New name) W/o. Katamneni Nagaraju, D.No: 5-70, Near panchayati office, Rayanapadu, Vijayawada Rural. Hereafter my name is known as KATAMNENI SAI PRIYA (New name).
AJB-194341

WANTED

» ప్రముఖ MNC ఇన్సూరెన్స్ కంపెనీలో Career కొరకు రిటైర్డ్, స్టేట్, సెంట్రల్, ప్రైవేట్, బ్యాంక్స్, టీచర్స్ కావలెను. Interested Call ✆ 91777 97988
AJB-225653

» సింగ్‌నగర్ మరియు సిటీలోని అన్ని ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. అనుభవం బట్టి జీతం. ఒంటరి వారికి వసతి. సంప్ర. 92472 71222, 96423 13999
AJB - 589

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 290/-
కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట, పెనమలూరు : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777 మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166

పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733 గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

నిమ్మకూరులో బాలయ్య

● సమస్యలపై పెద్దలతో చర్చ

● తక్షణం పరిష్కరించాలని జేసీకి ఫోన్‌లో ఆదేశం

పామర్రు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మంగళవారం స్వగ్రామం నిమ్మకూరును సందర్శించారు. ఎలాంటి హడావుడి, ఆడంబరాలు లేకుండా వచ్చిన బాలయ్య సమీప బంధువు ఇంట్లో కొంతసేపు గడిపారు. నిమ్మకూరు సమస్యలపై గ్రామ పెద్దలతో బాలకృష్ణ చర్చించారు. నిమ్మకూరు గ్రామ సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను ఆయన ఫోన్‌లో ఆదేశించారు. నిమ్మకూరులోని ఏపీ రెసిడెన్షియన్ వసతి గృహాల ఆధునీకీకరణకు చర్యలు తీసుకుంటానన్నారు. వేంకటేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి విషయమై టీటీడీ అధికారులతో ఆయన మాట్లాడారు. మండల టీడీపీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర నిమ్మకూరు గ్రామంలో చేపట్టన్ను ఇతర అభివృద్ధి పనులను బాలకృష్ణకు వివరించారు. గ్రామ సర్పంచ్ పడమటి శ్రీనివాసరావు, ప్రముఖులు నందమూరి శివరామకృష్ణ, జయకృష్ణ ప్రసాద్, సూరపనేని చంద్రశేఖర్, కుదరవల్లి నాగేశ్వరరావు, జంపాన చిన్ని, రజాక్, మంతెన రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వరుణ్‌తేజ్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో రామారావు

కనకదుర్గమ్మ సేవలో వరుణ్‌తేజ్

వన్‌టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను సినీ హీరో వరుణ్ తేజ్, మట్కా చిత్ర బృందం మంగళవారం దర్శించుకున్నారు. ఈ.వో రామరావు, ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆయనకు దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, ఆశీస్సులు అందజేశారు.



లక్ష బిల్వార్చన పూజలు చేస్తున్న అర్చకులు

మల్లేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన

వన్‌టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం శుద్ధ ఏకాదశి సందర్భంగా దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మల్లేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుతూ లక్ష బిల్వార్చన జరిపారు. బిల్వాల దర్శనంతోనే పాప విముక్తులవుతారని, ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని విశ్వాసం. ప్రత్యేకించి శుద్ధ ఏకాదశి, పౌర్ణమి, మాసశివరాత్రి తదితర పుణ్యదినాలలో మల్లేశ్వరునికి బిల్వార్చన చేస్తే మంచిదని వేదపండితులు పేర్కొన్నారు.



జయంతి సందర్భంగా టీవీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీవీ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో ఆర్డినేటర్ అరవ రమేష్, టీవీ కుమారులు

బాలల హక్కుల పరిరక్షణకు

టీవీఆర్ అలుపెరగని పోరాటం

● 108వ జయంతిలో వక్తల నివాళి

వన్‌టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : వీధి బాలలు, ఆపదలో ఉన్న బాలల సంరక్షణ, బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అలుపెరగని పోరాటం చేసిన నేత విజయవాడ నగర ప్రథమ మేయర్ టి.వెంకటేశ్వరరావు (టీవీఆర్) అని టీవీ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో ఆర్డినేటర్ అరవ రమేష్ పేర్కొన్నారు. హనుమాన్‌పేటలోని టీవీ భవన్‌లో టి.వెంకటేశ్వరరావు 108వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అరవ రమేష్, టి.వెంకటేశ్వరరావు కుమారులు టి.రమేష్, టి.సురేష్ తదితరులు టీవీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టీవీఆర్ కుమారులు రమేష్, సురేష్ మాట్లాడుతూ తన తండ్రి టీవీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజా గాయకుడు ఆర్.పిచ్చయ్య మాట్లాడుతూ నగర అభివృద్ధికి టీవీఆర్ విశేష కృషి చేశారన్నారు. బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ కె. ప్రకాష్ కుమార్, నవజీవన్ బాలభవన్ కౌన్సెలింగ్ కో ఆర్డినేటర్ ప్రసన్న కుమారి, కృపా ఫౌండేషన్ అధినేత రవీంద్ర, వీఎంసీ రిటైర్డ్ ఉద్యోగి మోహన్ కుమార్, వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సిబ్బంది, బాలలు పాల్గొన్నారు. బాలలకు స్వీట్లు, పండ్లు, ఆహారం అందజేశారు.



బాలోత్సవ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ అధ్యక్షుడు ఎస్.పి.రామరాజు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు

అమరావతి బాలోత్సవ్ 15 నుంచి

మొగల్రాజపురం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : అమరావతి బాలోత్సవ్ (పిల్లల పండగ)ను ఈనెల 15, 16, 17 తేదీల్లో పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామని బాలోత్సవ్ కమిటీ అధ్యక్షుడు ఎస్.పి.రామరాజు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు తెలిపారు. పీబీ సిద్ధార్థ కళాశాల సమావేశ మందిరంలో మంగళవారం బాలోత్సవ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రతి ఏడాది వలనే ఈ ఏడాది కూడా బాలోత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 200 పాఠశాలల నుంచి 12 వేల మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. 20 అంశాలలో 65 విభాగాలుగా విద్య, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తామన్నారు. బాలోత్సవ్ పోటీల వేదికలకు ప్రఖ్యాత శాస్త్రవేత్తల పేరు పెట్టామన్నారు. ఈ కార్యక్రమాన్ని బాలోత్సవ్ వ్యవస్థాపకులు వాసిరెడ్డి రమేష్‌బాబు, సిద్దార్థ ఆకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు ప్రారంభిస్తారన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు. పలు రంగాల కమిటీ సభ్యులు యార్లగడ్డ సుబ్బారావు, నాగళ్ల విద్యాఖన్నా, బాయన వెంకట్రావు, రవీంద్రబాబు, వెంకట్, గుమ్మా సాంబశివరావు పాల్గొన్నారు.

అభివృద్ధిలో సహకార రంగం పాత్ర కీలకం

● రేపటి నుంచి సహకార వారోత్సవాలు

● విజయవంతం చేయండి

● ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా



అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ నిధి మీనా, ఉన్నతాధికారులు

కృష్ణలంక, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, మెరుగైన ప్రపంచ నిర్మాణంలో సహకార రంగం పాత్ర కీలకమని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా అన్నారు. ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్న సహకార వారోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. 71వ అఖిల భారత సహకార వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఇన్‌చార్జి కలెక్టర్ నిధి మీనా మంగళవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు.

డాక్టర్ నిధి మీనా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకార్ సే సమృద్ధి యోజన పథకంలో ఇప్పటికే పలు కార్యక్రమాలను అమ లు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి జన ఔషధి ద్వారా జిల్లాలో ఐదు జనరిక్ మందుల కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. మూడు పెట్రోల్ బంకుల నిర్వహణను సహకార సంఘాలకు అప్పగించామన్నారు. సహకార సంఘాల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు జిల్లాలోని అన్ని సహకార సంఘాల డేటాను ఆన్‌లైన్‌లో పొందుపరచడం అభినందనీయమన్నారు. వారోత్సవాలలో భాగం గా 14వ తేదీన సహకార శాఖ అమలు చేసే నూతన కార్యక్రమాలను వివరించడం, 15వ తేదీన నూతన ఆవిష్కరణలు, సాంకేతిక సుపరిపాలన, 16వ తేదీన వ్యవస్థాపకత, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర, 17వ తేదీన సహకార సంస్థలు వ్యాపార సంస్థలుగా రూపాంతరం చెందడం, 18వ తేదీన సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, 19వ తేదీన మహిళలు, యువత, బలహీనవర్గాలకు చేయూతలో సహకార సంఘాల పాత్ర, 20వ తేదీన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో సహకార సంఘాల పాత్ర అంశాలపై అవగాహన కల్పించి సహకార సం ఘాల బలోపేతానికి కృషి చేయాలని నిధి మీనా తెలిపారు. జిల్లా కో ఆపరేటివ్ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరెడ్డి, జిల్లా కో ఆపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ సిహెచ్.శైలజ, డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి పి.కిరణ్‌కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.కేశవకుమార్ పాల్గొన్నారు.

మనస్తాపంతో టెన్త్ విద్యార్థి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : టెన్త్ విద్యార్థి ఎన్టీటీపీఎస్ వేడినీళ్ల కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇబ్రహీంపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదువుతున్న బత్తుల మస్తాన్ (17) ఆర్టీసీ డిపో వెనుక తన నానమ్మ వద్ద ఉంటున్నాడు. ఆదివారం రాత్రి ఇంట్లో స్వల్ప వివాదం జరిగింది. సోమవారం సాయంత్రం షాపునకు వెళ్లి వస్తానని బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా గాలించారు. మంగళవారం వేడి నీళ్ల కాలువలో మస్తాన్ మృతదేహం వెలుగుచూసింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి పంపి కేసు నమోదు చేసి ఎస్సై ఫణీందర్ దర్యాప్తు చేస్తున్నారు.



అక్కడికక్కడే మృతి చెందిన నాగరాజు

టిప్పర్ ఢీకొని రైతు మృతి

మైలవరం రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : రహదారి గోతులు రైతు ప్రాణాన్ని బలిగొన్నాయి. వెల్వడం గ్రామానికి చెందిన ప్రత్తిపాటి నాగరాజు (55) టీవీఎస్‌పై పత్తి చేలోకి వెళ్లి తిరిగి వస్తుండగా వెనుక నుంచి టిప్పర్ ఢీ కొట్టింది. టీవీఎస్ మోపెడ్‌ను గుంత నుంచి తప్పించే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి ఎస్సై సుధాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలి

● పోతుల బాలకోటయ్య

ధర్నాచౌక్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరించి నిధులు కేటాయించాలని అమరావతి బహుజన జేఏసీ అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు దగా పడ్డారన్నారు. దశాబ్దాలుగా ఆయా ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల కోసం పోరాడామని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అమలు కాకపోవడంతో ఆయా వర్గాల యువత ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో దళితులకు జరిగిన అన్యాయాలపై విచారణ కమిటీ వేసి న్యాయం చేయాలన్నారు. నవక్రాంతి పార్టీ అధ్యక్షుడు కనకం శ్రీనివాసరావు, రెల్లి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



ముసాయిదా కౌలు చట్టాన్ని ఆవిష్కరిస్తున్న కౌలు రైతులు, రైతు సంఘం నేతలు

ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే

కౌలురైతుల గుర్తింపు చట్టాన్ని ప్రవేశపెట్టాలి

● ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం డిమాండ్

గవర్నర్‌పేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కౌలు రైతుల గుర్తింపు కార్డుల చట్టాన్ని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఏపీ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సాగుదారుల హక్కుల చట్టం సవరణలుచ - ప్రత్యామ్నాయాలు అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై. రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం తీసుకురానున్న కౌలు రైతుల గుర్తింపు కార్డుల చట్టానికి సవరణలు చేస్తూ కౌలు రైతు సంఘం తయారు చేసిన నూతన ముసాయిదా చట్టాన్ని అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాసరావు భార్య నాగమణి ఆవిష్కరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ యజమాని సంతకం తప్పనిసరి చేస్తూ తీసుకువచ్చిన చట్టం వల్ల కౌలు కార్డుల జారీ గణనీయంగా పడిపోయిందన్నారు. కార్డులు పొందడానికి ఆటంకంగా తయారైన చట్టం వల్ల కౌలు రైతులకు పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీలు, ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు.

మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ చట్టాన్ని ప్రస్తుత సమావేశాల్లోనే ప్రవేశపెట్టడంతో పాటు కాలయాపన లేకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల ప్రయోజనాల కోసం తీసుకువచ్చిన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సంఘ కార్యదర్శి ఎం. హరిబాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పాత ప్రభుత్వం మీద సాకులు చెబుతూ కౌలు రైతుల చట్టాన్ని శాసనసభలో ప్రవేశపెట్టకుండా కాలయాపన చేయడం తగదన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా నాయకుడు చుండూరు రంగారావు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు టీవీ లక్ష్మణస్వామి, బైరగాని శ్రీనివాసరవు, పంచకర్ల రంగారావు, వల్లు రాజబాబు, ఎం. రామాంజనేయులు, జి. గోపాల్, కె. శివనాగేంద్ర, బాలరంగయ్య పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ అండర్-19 ఫెన్సింగ్ జట్ల ఎంపిక నేడు

విజయవాడ స్పోర్ట్సు, నవంబరు 12(ఆంధ్రజ్యోతి) : నగరంలోని కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 13న ఉదయం 9 గంటలకు కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 బాల, బాలికల ఫెన్సింగ్ జట్ల ఎంపిక జరుగుతుందని జిల్లా కార్యదర్శి వి.రవికాంత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వ్యక్తిగత ఫెన్సింగ్ కిట్ (ఎలక్ట్రానిక్ కిట్), ఎంటీ ఫారం, కళాశాల స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో ఎంపిక సమ యానికి రావాలని ఆమె కోరారు.




కబడ్డీలో ప్రతిభ చూపి ట్రోఫీ అందుకుంటున్న సిద్దార్థ మహిళా కళాశాల జట్టు

కబడ్డీ, క్రాస్ కంట్రీల్లో సిద్దార్థ మహిళల సత్తా

విజయవాడ స్పోర్ట్సు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మైలవరంలోని డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కృష్ణా యూనివర్శిటీ అంతర్ కళాశాలలు కబడ్డీ పోటీల్లో విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాల టీమ్ తృతీయ స్థానం సాధించింది. పి.దీవెన త్రివేణి ప్రతిభ చూపి ఈ నెల 28 నుంచి 30 వరకు అలగప్ప యూనివర్శిటీలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మాధవి తెలిపారు. కళాశాల యాజమాన్యం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ హేమ, కోచ్ పి శివభాస్కరరావు వారిని అభినందించారు. నూజివీడులోని ధర్మ అప్పారావు డిగ్రీ కళాశాలలో జరిగిన కృష్ణా యూనివర్శిటీ అంతర్ కళాశాలల క్రాస్ కంట్రీ పోటీల్లో సిద్దార్థ మహి ళా డిగ్రీ కళాశాల జట్టు రన్నరప్ నిలిచింది. ఆర్ యమునాబాయి ఈనెల 18 నుంచి మంగళూరులో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ టోర్నీకి ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్‌లో చెస్ పోటీలు



చెస్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అమర సుధీర్

వన్‌టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కాకినాడ జేఎన్‌టీయూ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆదేశాల మేరకు పొట్టిశ్రీరాములు చలువాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కాలేజీ ఆతిథ్యంలో చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీ కార్యదర్శి సీపీ అమర సుధీర్ తెలిపారు. మహిళలు, పురుషుల చెస్ పోటీల పోస్టర్లను ఆయ ఆవిష్కరించారు. అన్ని కళాశాలల నుంచి 300 మంది విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. చెస్ పోటీల పర్యవేక్షకుడిగా యూనివర్శిటీ సెక్రటరీ డాక్టర్ జె.పి.రాజు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ పోటీల్లో విజేతలు డిసెంబరు 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు చెన్నైలోని వెల్‌టెక్ యూనివర్శిటీలో జరిగే టోర్నమెంట్‌లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కాజ రాఘవయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ శరవణకుమార్, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ ఎ.పతంజలి శాస్త్రి, పరిపాలనా విభాగం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సురేష్ బాబు, పరీక్షల పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఎస్.మణికంఠ, ఫిజికల్ డైరెక్టర్ విక్టర్ జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.



అబాకస్‌లో విజయవాడ సత్తా

భవానీపురం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కోల్‌కతాలోని సిప్ అబాకస్ ఇండియా ఈనెల 10న నిర్వహించిన 21వ అంతర్జాతీయ పోటీల్లో విజయవాడలోని భవానీపురం, వన్‌టౌన్ సిప్ అబాకస్ శాఖల నుంచి 12 మంది పాల్గొనగా, 11 మంది విద్యార్థులు వివిధ స్థాయిల్లో ట్రోఫీలు సాధించినట్లు నిర్వాహకులు మధుసూదన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. అబాకస్ మెంటల్, అర్థమెటిక్ పోటీల్లో ఆరువేల మంది పోటీ పడగా, కె సాయి జెస్సిక, నోయల్ శామ్యూల్, యం.హృదయ్ సిద్విక్, ఎం.బృంద, షేక్ హానీఫా, శ్రీ హర్ష, కె విహాన్, సీహెచ్ జగదీశ్వర్, ఎన్ .దీక్షిత, ఆర్ ప్రభాస్ ట్రోఫీలను అందుకున్నారన్నారు. ముఖ్య అతిథులు సిప్ అబాకస్ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ విక్టర్, అన్ని రాష్ట్రాల ఇన్‌చార్జులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నైపుణ్యం కలిగిన క్రీడాకారులను తయారు చేయాలి



సమగ్ర శిక్ష పీడీతో శాప్ చైర్మన్ రవినాయుడు

విజయవాడ స్పోర్ట్సు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల స్థాయి నుంచి నైపుణ్యం కలిగిన క్రీడాకారుల తయారీకి కంకణబద్ధులు కావాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. పటమటలోని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావుతో శాప్ చైర్మన్ సమావేశమై క్రీడల ప్రాధాన్యతలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఇతర వ్యవహారాలపై చర్చించారు. 2024-25 సంవత్సరానికి సమగ్ర శిక్ష అందించాల్సిన క్రీడా సామాగ్రిలో పంపిణీలో నాణ్యత, పారదర్శకతతో పాటు, క్రీడలకు ప్రతి పాఠశాలలో ప్రాధాన్యత ఉండేలా తగుచర్యలు తీసుకోవాలని కోరారు.

ఉమ్మడి కృష్ణా స్కేటర్లకు పతకాల పంట



పతకాలు సాధించిన స్కేటర్లు, జట్టు మేనేజర్ జి.దుర్గాకుమార్

విజయవాడ స్పోర్ట్సు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కాకినాడలో జరిగిన ఏపీ స్టేట్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఉమ్మడి కృష్ణా స్కేటర్లు సత్తా చాటి పతకాలను కైవసం చేసుకున్నట్లు శరత్ రోలర్ స్కేటింగ్ అకాడమీ మేనేజర్ దుర్గాకుమార్ తెలిపారు. 9-11 విభాగంలో భార్గవ్‌కు స్వర్ణం, 14-17 ఏళ్ల విభాగంలో యోషిత్‌రెడ్డి రెండు స్వర్ణ, రెండు రజత పతకాలు, పయ్యావుల రిషికేష్ స్వర్ణ, కాంస్య పతకాలు, లీలా వెంకట్ సుధీర్ స్వర్ణం, రెండు కాంస్య పతకాలు, 17 ఏళ్ల పైబడిన బాలికల విభాగంలో తిరుమలశెట్టి గీష్మిత రెండు రజత, ఒక కాంస్య పతకం, బాలుర విభాగంలో రత్నరాజు రెండు స్వర్ణ పతకాలను సాధించి మైసూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్రీడాకారులను, శిక్షణ ఇచ్చిన కోచ్ మాకాని శరత్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్త మల్లిఖార్జునరావు అభినందించారు.



పెరికీడులో అఘోరీ కారు వద్ద గుమిగూడిన ప్రజలు

జంక్షన్‌లో అఘోరీ

హనుమాన్‌జంక్షన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల ట్రెండింగ్‌గా మారిన అఘోరి (నాగసాధు) మంగళవారం హనుమాన్‌జంక్షన్‌లో కన్పించింది. పిఠాపురం నుంచి విజయవాడకు జంక్షన్ బైపాస్‌లో వెళుతూ మార్గమధ్యలో పెరికీడు అండర్ పాస్ కింద కాసేపు కారులోనే విశ్రాంతి తీసుకున్నారు. కారు మీద పెద్ద అక్షరాలతో అఘోరి నాగసాధు అనే పేరుతో పాటు కారు బ్యానెట్ మీద పుర్రెలు కనిపించాయి. కారంతా అఘోరి స్టిక్కర్లు అంటించి ఉండడంతో స్థానికులు గుర్తించి గుమిగూడారు. కారులో నిద్ర పోతున్న నాగసాధును ఆసక్తిగా చూస్తూ కారుతో సెల్ఫీలు తీసుకున్నారు. ప్రజల అలికిడి విని అఘోరి మేల్కొని కారును తానే

బీసీలకు ప్రభుత్వం పెద్దపీట

గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి

వన్‌టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): బడ్జెట్‌లో రూ.39 వేల కోట్లు కేటాయించటం ద్వారా బీసీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఏపీ గౌడ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గుర్నుమూర్తి అన్నారు. ఆటోనగర్‌లోని జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీల పట్ల ప్రేమాభిమానాలు చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు అభినందనలు తెలిపారు. బడుగు బలహీనవర్గాలకు టీడీపీ ప్రభుత్వం ఆది నుంచి అండగా నిలుస్తోందన్నారు. గతంలో లోటు బడ్జెట్, ఆర్థిక సమస్యలు, రాజధాని లేని పరిస్థితులలలో కూడా వేల కోట్లు బడ్జెట్ కేటాయింపులు జరిపి బీసీలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు పి. థామస్, కత్తుల మణికంఠ, శొంఠి శివరామ్ ప్రసాద్ గౌడ్, మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలపై కేసు కొట్టివేత

గన్నవరం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నేతలపై నమోదు చేసిన అక్రమ కేసును గన్నవరం కోర్టు కొట్టివేసింది. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ 2021లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరీపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండిస్తూ టీడీపీ శ్రేణులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు వైసీపీ ప్రభుత్వం ఒత్తిడితో ఎఫ్ఐఆర్ నెంబర్ 498-2021, 341, 188 సెక్షన్ల కింద ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారని, జాతీయ రహదారిపై అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించారని అభియోగం మోపుతూ కేసు నమోదు చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షుడు ఆరుమళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు మండవ అన్వేష్, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మకూరి మధు, బోడపాటి రవి, మేడేపల్లి రమా, షేక్ అబుల్యాజ్, చిక్కవరపు నాగమణి తదితరులపై కేసు నమోదు చేసి కోర్టుకు పెట్టారు. గన్నవరం అదనపు జూనియర్ సివిల్ జడ్జి మంగళవారం కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చారు. న్యాయవాది, టీడీపీ లీగల్ సెల్ నాయకుడు జాస్తి తాతారావుకు పార్టీ నాయకులు ధన్యావాదాలు తెలిపారు.

నందిగామ ఏసీపీగా తిలక్



విజయవాడ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : నందిగామ ఏసీపీగా ఏబీజీ తిలక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కాశీబుగ్గ డీఎస్పీగా పనిచేస్తున్న ఆయనను కొద్దిరోజుల క్రితం నందిగామకు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తిలక్ పోలీసు కమిషనర్ రాజశేఖరబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంతకుముందు ఏబీజీ తిలక్ కాకినాడలో లా అండ్ ఆర్డర్, సీఐడీ విభాగాల్లో పనిచేశారు.

విద్యుత్ విజిలెన్స్ దాడులు

ఎ.కొండూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ విజిలెన్స్ అధికార్లు మండలంలోని వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్టు విజిలెన్స్ ఎస్పీ అల్ఫాన్స్ తెలిపారు. విద్యుత్ సిబ్బం ది 43 బృందాలుగా 1670 గృహ సర్వీసులు, 319 వాణిజ్య సముదాయాలు, 14 ఇతర సర్వీసులు తనిఖీ చేసి 135 సర్వీసులకు అదనపు లోడుకు రూ, 4.20 లక్షలు జరిమానా విధించినట్టు ఆయన తెలిపారు. తొమ్మిది మంది మీటర్లు లేకుండా విద్యుత్ వినియోగిస్తుండడంతో రూ.8465 విధించామన్నారు. దాడుల్లో ఈఈ లు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, డీఈఈ, రామకృష్ణ, ఏఈలు, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం సీజ్

మైలవరం రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పొందుగల గ్రామంలో సోమరాత్రి అనంతవరం రోడ్డులో ఉన్న కోళ్ల ఫారంలో 20 క్వింటాళ రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై డీటీ మాధవి సీజ్ చేశారు. చిలుకూరు రంగారెడ్డి అనే వ్యక్తి రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేశారనే సమాచారంతో కోళ్ల ఫారాలపై దాడులు చేసి బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఆమె తెలిపారు. అతనిపై 6 ఏ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	119,128, 139
చికెన్ విత్ స్కిన్	224
చికెన్ స్కిన్‌లెస్	234

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.535

ముడా ఛైర్మన్ మట్టాకు అభినందనలు



మట్టా ప్రసాద్‌ను అభినందిస్తున్న నేతలు

గుడివాడ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : గుడివాడకు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మట్టా ప్రసాద్‌ను మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ (ముడా) ఛైర్మన్‌గా నియమితులవ్వడం అభినందనీయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వలపర్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక సత్యనారాయణపురంలోని ఆయన స్వగృహంలో మట్టాను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, బీజేపీ నాయకులు మాకాని జనార్ధనరావు, పి.వీరభద్రరావు, పి.సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

రోలర్ స్కేటింగ్‌లో
డా.కేకేఆర్స్ విద్యార్థులకు పతకాలు



అభినందిస్తున్న సత్యారామ్

గుడివాడ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : 36వ రాష్ట్ర అంతర్ జిల్లాల రోలర్ అండ్ ఇన్ లైన్ హాకీ పోటీల్లో స్థానిక డా.కెకెఆర్స్ విద్యార్థులు పతకాల పంట పండించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సత్యారామ్ తెలిపారు. మంగళవారం స్థానిక పాఠశాలలో పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జి.అశ్రీత్, జె.సమి త్‌లు కాంస్య పతకాలు, జె.సమిత్ వెండి పతకం, దివిష, కారుణ్య, వన్షికలు బంగారు పతకాలు, దివిష, కారుణ్యలు వెండి, జె.జాహ్నవి కాంస్యం, ఇ.నిఖిల వెండి, కె.భానుప్రణవ్ కాంస్య, వెండి పతకం సాధించారని తెలిపారు. ప్రిన్సిపాల్స్ లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి, , విద్యార్థులు అభినందించారు.

మహిళల రక్షణకు శక్తి టీమ్‌లు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శుభాకర్

కూచిపూడి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు నివారించే క్రమంలో భాగంగా మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పోలీసు శాఖాధికారులు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై పామర్రు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.శుభాకర్, కూచిపూడి ఎస్‌ఐ ఎం.సుబ్రహ్మణ్యం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లాలో మహిళల రక్షణ కోసం శక్తి టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలియజేస్తూ వారు నిరంతరం పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పరిస్థితులను సమీక్షిస్తారని తెలిపారు. మాదకద్రవ్యాలు సేవిస్తే కఠిన చర్యలు చేపట్టి కేసులు నమోదు చేస్తామన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులంతా తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలని, మైనర్లు వాహనాలు నడపరాదని తెలిపారు.

గుడివాడ : స్థానిక ఎస్‌పీఎస్ జూనియర్ కళాశాలలో టూటౌన్ సీఐ సీహెచ్ నాగప్రసాద్ ఆధ్వర్యంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ జాస్మిన్ పలు విషయాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. డయల్ 112, సోషల్ మీడియా, ఇన్‌స్టా, ఫేస్‌బుక్ వాడేటప్పుడు, కళాశాలకు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇంటి చుట్టూపక్కల వారితో ఎలా ఉండాలో, బాలికా వివాహాలపై శక్తి టీం అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, శక్తి టీం సభ్యులు స్వర్ణలత, రాజకుమారి పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక



అభినందిస్తున్న సాయి

గుడివాడ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ఎంపికైన టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్‌ను టీఎన్ ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రణవ్ భవిష్యత్తులో మరింత ఉన్నతశిఖరాలను అధిరోహించాలని నిమ్మగడ్డ ఆకాంక్షించారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఆకస్మిక దాడులు

పెదపారుపూడి: మద్యం అక్రమ విక్రయాలు అరికడుతున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌ఐ ఎం.రామశేషయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నందివాడ, పెదపారుపూడి మండలాల్లో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస చౌదరి ఆదేశాలతో సీఐ పి.వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఆకస్మిక దాడులు చేశామన్నారు. నలుగురి వద్ద నుంచి 65 క్వార్టర్ బాటిళ్ల స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. హెచ్‌సీలు బి.సుబ్బారావు, కె.మధు పాల్గొన్నారు



అమృతమూర్తికి అశ్రునివాళి

ఆప్యాయతానురాగాలతో అందరి మంచిని కాంక్షించి, మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు కృషిచేసిన మా కుటుంబ దైవం, మా మాతృమూర్తి శ్రీమతి గోరుముచ్చు సావిత్రి గారి మరణానికి చింతిస్తూ... వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భవంతుని ప్రార్థిస్తూ...

కీ.శే. గోరుముచ్చు సావిత్రి గారు
రిటైర్డ్ టీచర్, పెదపూడి, మొవ్వ మండలం
జననం : 15-01-1944, మరణం: 05-11-2024
భర్త: కీ.శే. గోరుముచ్చు వెంకటేశ్వరరావు రిటైర్డ్ టీచర్

కుమారుడు - కోడలు :
గోరుముచ్చు శ్రీనివాసరావు - రజనీ ప్రియ
B.Tech.,
DEE ఇరిగేషన్, గోపాలపురం, W.G.Dist

కుమార్తెలు - అల్లుళ్ళు :
వెంకటమణి B.SC (Ag) - వీరాబత్తిన రవిబాబు M.Com
ADA మండవల్లి — శ్రీ సెరి ఎంటర్ ప్రైజెస్, పెదపూడి
లక్ష్మీ B.A., B.Ed - జిన్నాబత్తిన శ్రీనివాసరావు B.A
SGT, M.P.P స్కూల్, అయ్యంకి — SMT కమ్యూనికేషన్స్, పెదపూడి

మరియు మనుమలు, మనుమరాండ్రు & ముని మనుమరాలు, మునిమనుమడు

పెద్దకర్మ : ది13-11-24 బుధవారం మొవ్వ మండలం, పెదపూడి గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును

ఎమ్మెల్యేల శిక్షణ ఉపయోగకరం : వర్ల

పామర్రు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కూట మి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను గ్రామాల్లో ప్రజల మధ్యకు తీసుకెళ్లేందుకు ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. అసెంబ్లీ సమావేశపు మంది రంలో మంగళవారం నిర్వహించిన ఎమ్మెల్యేల శిక్ష ణా తరగతుల్లో పామర్రు ఎమ్మెల్యే హోదాలో వర్ల కుమార్ రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన తన లాంటి 84మంది ఎమ్మెల్యేలకు సభా సంప్ర దాయాలు, ఏలా గౌరవించాలో తెలుకోవడంతో పాటుగా సమావేశాల సందర్భంలో క్వశ్చన్ అవర్ అంటే ఏంటి, జీరో అవర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ తదితర విషయాలపై అవగాహన కలిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యేల బాధ్యతలను, కీలక చర్చల్లో ఎలా మెలగాలో, బిల్లులు పద్దులు, ఎమ్మెల్యేల హక్కులపై శిక్షణ ఇచ్చారన్నారు. నియోజవర్గ అభివృద్ధికి అనుసరించే అంశాలు చాల ఉపయోగకరంగా ఉన్నాయన్నారు.

నాణ్యమైన ప్రణాళికలు రూపొందించండి : ఎంపీడీవో

పెదపారుపూడి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి అవగాహనతో, సమన్వయంతో ముందుకు వెళ్లి నిర్దిష్ట కాలపరిమితితో సమగ్రమైన, నాణ్యమైన ప్రణాళికలు రూపొందించవలసిన అవసరం ఉందని పెదపారుపూడి ఎంపీడీవో సీతామహాలక్ష్మి అన్నారు. పెదపారుపూడి మండల పరిషత్ కార్యాలయంలో 2025-26 జీపీడీపీ /బీపీడీపీ /డీపీడీపీ ఆచరణ ప్రణాళిక రూపకల్పనకు అనుసరించాల్సిన విధానంపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆమె మంగళవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ గోగం సురేష్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రణాళిక తయారీలో ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి టైడ్ అన్ టైడ్ గ్రాంటుల విషయంలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి పనులు ప్రతిపాదించాలని అన్నారు. సహాయ కోర్సు డైరెక్టర్‌గా ఈవోపీఆర్‌డీ వంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు రోజుల శిక్షణలో నేడు మండలంలోని డిజిటల్ అసిస్టెంట్లకు, వెలుగు మహిళా గ్రామ సమైఖ్య మహిళలకు, మండల స్థాయి లైన్ డిపార్ట్‌మెంట్స్ అధికారులకు శిక్షణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కృష్ణవేణి, విజయ్ కుమార్, ఎమ్మెల్సీ సౌమ్య, డిపి దిలీప్ ట్రైనర్స్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వీరంకి వెంకట గురుమూర్తికి సత్కారం



గురుమూర్తిని సత్కరిస్తున్న బాబూరావు

పమిడిముక్కల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితుడైన వీరంకి వెంకట గురుమూర్తిని పమిడిముక్కల మండల మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబూరావు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మంగళవారం సత్కరించారు. గురుమూర్తిని ఆయన నివాసంలో పలువురు నాయకులు కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కొల్లిపర బాబి, యార్లగడ్డ శ్రీనివాసరావు, గడ్డిపాడు గ్రామపార్టీ అధ్యక్షుడు బొల్లా మల్లికార్జునరావు, యండూరి పిచ్చేశ్వరరావు, రామాంజనేయ ప్రసాద్, ఎం. నాగరాజు, శ్రీను, వి.నాగరాజు, పి. శివరామకృష్ణ తదితరులు గురుమూర్తిని సత్కరించారు.

విద్యుత్ మీటర్ల ఆకస్మిక తనిఖీలు



వివరాలను తెలుపుతున్న అధికారులు

తోట్లవల్లూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : తోట్లవల్లూరు మండలంలో మంగళవారం విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో విద్యుత్ మీటర్ల ఆకస్మిక తనిఖీలు జరిపారు. తనిఖీల అనంతరం తోట్లవల్లూరు సబ్‌స్టేషన్ వద్ద ఉయ్యూరు డివిజన్ ఈఈ డి. కృష్ణనాయక్, విజిలెన్స్ ఈఈ సీహెచ్ వాసు విలేకరులతో మాట్లాడుతూ 150 మంది సిబ్బంది 30 బృందాలుగా ఏర్పడి 2,035 గృహ, వాణిజ్య మీటర్లను తనిఖీ చేశారని, ఇందులో 319 మీటర్లపై ఓవర్‌లోడు ఉన్నట్టు గుర్తించినట్లు తెలిపారు. ఈ 319 సర్వీసులకు రూ. 8,97,472 జరిమానా విధించినట్లు తెలిపారు. సమావేశంలో ఉయ్యూరు డిప్యూటీ ఈఈ హేమకుమార్, అవనిగడ్డ డిప్యూటీ ఈఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు, చల్లపల్లి డిప్యూటీ ఈఈ శివ నాగేశ్వరరావు, విజిలెన్స్ డిప్యూటీ ఈఈ లక్ష్మీ నారాయణ, మండల విద్యుత్ ఏఈ దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

పమిడిముక్కల, నంబరు 12 (ఆంధ్రజ్యోతి): పత్తేలంక మసీదు మాన్యం భూములను రెవెన్యూ రికార్డులలో రైతుల పేర్లతో నమోదు చేసిన రెవెన్యూ ఉద్యోగులు, అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. పత్తేలంకలో రీసర్వే భూ సమస్యలపై మంగళవారం గ్రామసభ నిర్వహించారు. సర్వే నంబర్లు 21, 22/1, 22/2, 22/3, 22/4 , 26 లలో 32ఎకరాల 69 సెంట్ల మసీదు మాన్యం రెవిన్యూ రికార్డులలో మసీదుమాన్యం భూములుగా నమోదు చేసినప్పటికి, రీ సర్వేలో రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి రైతుల పేర్లు నమోదు చేశారని, ఆ భూములకు రైతుల పేరున పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసిన వారిపై చర్యలు తీసుకుని వాటిని రద్దు చేయాలని కోరుతూ గ్రామసభ డీటీ ఏసుపాదంకు ఫిర్యాదు చేశారు.

రబీ సీజన్‌కు మినుము విత్తనాలు వెదజల్లుకోండి

ఉయ్యూరు చెరకు పరిశోధనా కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఉదయభాస్కర్

గుడివాడ రూరల్: వచ్చే రబీ సీజన్‌కు మినుము విత్తనాలను విత్తనశుద్ధి చేసుకుని పొలాల్లో వెదజల్లుకోవాలని ఏరువాక ఉయ్యూరు చెరకు పరిశోధనా కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఉదయభాస్కర్ అన్నారు. మంగళవారం లింగవరం, వలివర్తిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము మొక్కలు వచ్చిన తర్వాత చీడ పీడల నివారణకు ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మినుము పైరులో బంగారు తీగ కలుపు మొక్క రాకుండా ముందు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారిణి బోలెం అనంతలక్ష్మి మాట్లాడుతూ మండలంలో ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరసమైన ధరలకు అమ్ముకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారులు బి.అనిత, బి.అనూష, లింగవరం, వలివర్తిపాడు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యదేవుని వ్రతం



సత్యనారాయణస్వామివ్రతంలో పాల్గొన్న భక్తులు

పామర్రు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాపర్ల గ్రామంలోని గణ్యశ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ముకుంద భార్గవాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వ్రతాలకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తల మండలి కార్యదర్శి కాకర్ల మాధవి పర్యవేక్షించారు. ఆలయంలోని పరమశివునికు వివిధ ప్రాంతాలకు చెందిన దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక అభిషేకాలు, కార్తీక దీపారాధనలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు ప్రముఖులు పాల్గొన్నారు.

గోవుల పోషకులను ప్రోత్సహించడమే ధ్యేయం



రోజ్‌మిల్క్ పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

గుడ్లవల్లేరు:గోవుల పోషకులను ప్రోత్సహించాలనే సత్‌సంకల్పంతో గుడ్లవల్లేరు నెహ్రూ పశువుల సంత గ్రామాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 75 ఏళ్లుగా గోప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని జిల్లా పశు సంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ చిన నరసింహులు అన్నారు. మంగళవారం స్థానిక నెహ్రూ పశువుల సంత గ్రామాభివృద్ధి సంఘం వారిచే నిర్వహించిన గోవుల ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 60కి పైగా ఒంగోలు, గిర్, ముర్రా పలు జాతి ఆవులను ప్రదర్శించారు. అనంతరం 250 లీటర్లు రోజ్ మిల్క్ ను 1000 మంది పిల్లలకు,పెద్దలకు పంపిణీని జేడి చిన నరసిహులు, డిడి సిహెచ్ శ్రీనివాస్‌లు పంపిణీ ప్రారంభిచారు. కార్యక్రమంలో సంత కమిటీ అధ్యక్షులు వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, సహకార్యదర్శి వల్లభనేని బాపయ్య చౌదరి, డైరెక్టర్లు వెంకటరావు, రామకోటేశ్వరరావు, నారాయణప్రసాద్, రవికుమార్, కోటేశ్వరరావు,కె.ప్రభాకరరావు,అడుసుమిల్లి భూపతి పశుసంవర్ధకశాఖ ఎడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వేలం పాట ద్వారా రూ.13.26 లక్షల ఆదాయం

పెదపారుపూడి: జమిదింటకుర్రు గ్రామం పంచాయతీ పరిధిలో ఉన్న 14 ఎక రాలు, 1.5 ఎకరాల చెరువులో చేపల పెంపకం కోసం సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో రూ.50 వేలు డిపాజిట్ కట్టి నలుగురు వేలం పాటలో పాల్గొన్నారు. జాస్తి సూర్యనారాయణ అనే వ్యక్తి 14 ఎకరాల చెరువుని రూ.12.65 లక్షలకు వేలం పాట దక్కించుకున్నారు. 1.5 ఎకరాల చెరువుని రూ.61 వేలుకి రాజారెడ్డి అనే వ్యక్తి చెరువును పాడారు. ఈవోపీఆర్ శ్రీనివాస్, కృష్ణవేణి, గ్రామసర్పంచ్ శివరాం ప్రసాద్, విశ్వేశ్వరరావు, పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై ఆకస్మిక తనిఖీ

గుడివాడ, నవంబరు12(ఆంధ్రజ్యోతి) : పురపాలక సంఘం ప్రజారోగ్యశాఖ నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహణను మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం పట్టణంలోని పలువార్డుల్లో జరుగుతున్న చెత్త సేకరణ, డ్రెయిన్ల క్లీనింగ్, బ్రషింగ్, కాల్వ పోగుల తొలగించుటను పరిశీలించి సూచనలు చేశారు.ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శులు, శానిటరీ మేస్త్రీలు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

మానవతా స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం

గుడివాడ : మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కోన రామారావు మాతృమూర్తి అప్పాయమ్మ 18వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక అన్న క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జయలక్ష్మీ, నియంత్రణ కమిటీ ఛైర్మన్ వీరశేషగిరిరావు, ఛైర్మన్ వేణుగోపాలరావు, అధ్యక్షుడు గోపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు అందజేత

గుడివాడ : స్థానిక మందపాడులోని నిరాశ్రయుల తాత్కాలిక ఆశ్రమంలో మంగళవారం కంచర్ల భిక్షం, పుష్పావతిల 33వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కంచర్ల మహేష్ దంపతులు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిరాశ్రయుల వృద్దుల ఆశ్రమ మేనేజర్ లంకపల్లి పురుషోత్తం, మహేశ్, స్నేహితులు, వృద్దులు పాల్గొన్నారు.

మొవ్వ ఎస్సీ హాస్టల్‌కు ఫ్యాన్లు, కుర్చీలు బహూకరణ

కూచిపూడి : మొవ్వ ఎస్సీ బాలుర వసతి గృహానికి ఏడు సీలింగ్ ఫ్యాన్లు, నాలుగు ఫైబర్ కుర్చీలను గ్రామానికి చెందిన పి.దినేష్ అందజేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ శ్యామ్యూల్, సిబ్బంది దాతను అభినందించారు. హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన దుప్పట్లను హాస్టల్ అధికారులు, సిబ్బంది అందజేశారు.

ఘనంగా గౌస్‌పాక్ జెండా ఆవిష్కరణ

గుడివాడ : మండల పరిధి మల్లాయిపాలెం శివారు టిడ్కో కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన గౌస్ పాక్ జెండా వద్ద మంగళవారం టీడీపీ మైనార్టీ విభాగ నాయకులు జబీన్, రషీద్‌లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రారంభించారు. మైనార్టీ నాయకులు ఖుద్దూస్, మోబీన్, చానా, ఇబ్రహీం, రెహమాన్, ఖాజా, బాజీ పాల్గొన్నారు.


మండల సమావేశం రేపు

గుడివాడ రూరల్, మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 14న జరుగుతుందని ఎంపీడీవో డి.వై.విష్ణు ప్రసాద్ మంగళవారం తెలిపారు. సర్వసభ్య సమావేశం ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ గద్దె పుష్పరాణి అధ్యక్షతన నిర్వహిస్తామని తెలిపారు.

అయ్యప్పలకు సద్ది

గుడివాడ : నందివాడ మండలం జొన్నపాడు శివారు టెలిఫోన్ నగర్‌లోని శ్రీఅయ్యప్ప స్వామి దేవస్థానంలో మంగళవారం అయ్యప్ప మాలధారులకు సద్ది ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, మాలదారులు పాల్గొన్నారు.

విజయవాడ : జయరామ్	మచిలీపట్నం : రేవతి పిక్చర్‌ప్యాలెస్
విజయవాడ : జి3రాజ్‌యువరాజ్	మచిలీపట్నం : PVR వరం సెంట్రల్ మాల్
విజయవాడ : ఊర్వశి INOX	గుడివాడ : ABR కాంప్లెక్స్
విజయవాడ : మిరాజ్ సినిమాస్	గుడివాడ : భాస్కర్
ఎం.జి.రోడ్డు: లైలా INOX	నందిగామ : మయూరి
లబ్బీపేట : పివిపిసినీపోలీస్	జగ్గయ్యపేట: శ్రీఅలంకార్ సినిమాస్
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్	మైలవరం : నారాయణ థియేటర్
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	తిరువూరు : శ్రీకృష్ణాటాకీస్
పటమట : LEPL INOX	విస్సన్నపేట : వెంకటేశ్వర
అశోక్‌నగర్ : పవర్ 1 సినీపోలీస్	
పనటౌన్ : సాయిరామ్ స్క్రీన్స్	
పాయకాపురం : రవీంద్రసినిమాస్	
కానూరు : శ్రీవిజయలక్ష్మీ	
పోరంకి : బాలాజీ సినివిల్లా	
ఉయ్యూరు : దీపక్ మహల్	
పామర్రు : గగన్‌మహల్	
చల్లపల్లి : కోమల	
అవనిగడ్డ : రామకృష్ణ	
పెడన : శ్రీకృష్ణతులసి	
కైకలూరు : మాగంటి థియేటర్	
నూజివీడు : ద్వారక కాంప్లెక్స్	
ఇబ్రహీంపట్నం : బాలాజీ ఐకానియా	
కొండపల్లి : శివకృష్ణ	
కంచికచర్ల : శ్రీనివాస మహల్	



ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-194339

» బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి. ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును స్పాట్ క్యాష్. (100% జెన్యూన్) సంప్ర. సెల్ : 945 945 3338.
AJB-194336

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-194100

» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా DEGREE, P.G, MBA, MCA, AUTHORIZED STUDY & EXAM CENTER. డైరెక్టు 10th, ఒకే సం.లో ఇంటర్. భవ్య అకాడమి (Since : 2001) : 97053 35678.
AJB-119

FOR SALE

» విజయవాడ పైపులరోడ్డు వాంబే కాలనీ దగ్గరలో గృహప్రవేశానికి సిద్ధంగా 125 చ.గ.లలో న్యూ 3 ఫ్లోర్స్ బిల్డింగ్ మరియు 2 BHK ఫ్లాట్ ప్రశాంత్ కాలనీ రోడ్ నెం.2లో అమ్మకం ✆ 80746 23884, 83176 37676
AJB -194364

పొలం అమ్మకము

» మొవ్వ మండలం, పెదననగల్లు గ్రామంలో మెయిన్ కాలువను అనుకొని 5 ఎకరాల 70 సెంట్లు మాగాణి పొలము బోరు సౌకర్యముతో అమ్మబడును. సంప్ర: 90320 84418
AJB -194121

PLOT FOR SALE

» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి మీ, బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర. 90328 90357.
AJB -102

TO - LET

» విజయవాడ, ఆటోనగర్‌లో 3,4 రోడ్డులలో షాపులు అద్దెకు కలవు. బిర్యానీ, భోజనం, టిఫిన్ సెక్షన్‌కు పనికివచ్చే షాపులు కూడా అద్దెకు ఉన్నవి. సంప్ర. సెల్ : 96181 26161
AJB - 194278

CHANGE OF NAME

» I Chunduru Sai Priya (Old name) D/o. Srinu, I have changed my name as KATAMNENI SAI PRIYA (New name) W/o. Katamneni Nagaraju, D.No: 5-70, Near panchayati office, Rayanapadu, Vijayawada Rural. Hereafter my name is known as KATAMNENI SAI PRIYA (New name).
AJB-194341

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166

మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	119, 128, 139
చికెన్ విత్ స్కిన్	224
చికెన్ స్కిన్‌లెస్	234

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.535

బీచ్ దారిలో ముళ్లకంప తొలగింపు



మచిలీపట్నం టౌన్, నవంబరు 12 (ఆంధ్ర జ్యోతి) : మంగినపూడి బీచ్‌లో కార్తీకపౌర్ణమికి లక్షలాది భక్తులు సముద్ర స్నానాలు చేస్తున్న దృష్ట్యా బీచ్‌కు వెళ్లేదారిలో రోడ్డకిరుపక్కలా ఉన్న ముళ్ల కంపలను తొలగించే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. కృష్ణాజిల్లా తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, లంకే శేషగిరి, హరికృష్ణ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



రిలే దీక్షల్లో రైతు సంఘం నాయకులు

దాళ్వాకు అనుమతి ఇవ్వాలని రిలే దీక్షలు

బంటుమిల్లి, నవంబరు, 12 (ఆంధ్రజ్యోతి): బంటుమిల్లి ప్రధాన కాలవ పరిధిలో దాళ్వా వరి సాగుకు ప్రభుత్వం అను మతులు ఇవ్వాలం టూ బంటు మిల్లిలో చేపట్టిన రిలే దీక్ష నాల్గ వ రోజుకు చేరుకుంది. కృత్తివెన్ను మాజీ ఎంపీపీ వలవల సత్యనారాయణ, నాదెండ్ల సుబ్రమణ్యం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, సుజ్ఞానం జనార్దనరావు, అజయ్ ఘోష్, వెంట్రపాటి సురేష్, కంఠ మనేని మురళీ, పత్తి లక్ష్మణరావు, సుంకర వెంకన్న, బండ్రెడ్డి వీరాంజనేయులు, రమేష్, వంగలరాజు పాల్గొన్నారు.

విజయవాడ - దోకిపర్రు బస్సును
శారదాయిపేట వరకు నడపాలి



ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావును కలసిన టీడీపీ నాయకులు

గూడూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ - దోకిపర్రు బస్సును గూడూరు మండలం ముక్కొల్లు, కంటావ, శారదాయిపేట వరకు పొడిగించాలని ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావును మంగళవారం గ్రామల ప్రజలు కలసి విజ్ఞప్తి చేశారు. 300 మంది సంతకాలు చేసిన వినతిపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ముక్కొల్లు టీడీపీ అధ్యక్షుడు సమ్మెట చంద్రశేఖర్, జనసేన నాయకుడు కోలపల్లి మహంకాళరావు, సమ్మెట సుబ్బారావు, బడే శివరామకృష్ణ తదితరులు పాల్గన్నారు.

విజయవాడ : జయరామ్	మచిలీపట్నం : రేవతి పిక్చర్‌ప్యాలెస్
విజయవాడ : జీ3రాజ్‌యువరాజ్	మచిలీపట్నం : PVR పరం సెంట్రల్ మాల్
విజయవాడ : ఊర్వశి INOX	గుడివాడ : ABR కాంప్లెక్స్
విజయవాడ : మిరాజ్ సినిమాస్	గుడివాడ : భాస్కర్
ఎం.జి.రోడ్డు : లైలా INOX	నందిగామ : మయూరి
లబ్బీపేట : పివిపిసినీపోలీస్	జగ్గయ్యపేట : శ్రీఅలంకార్ సినిమాస్
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్	మైలవరం : నారాయణ థియేటర్
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	తిరువూరు : శ్రీకృష్ణాటాకీస్
పటమట : LEPL INOX	విస్సన్నపేట : వెంకటేశ్వర
అశోక్‌నగర్ : పవర్ 1 సినీపోలీస్	
వన్‌టౌన్ : సాయిరామ్ స్క్రీన్స్	
పాయకాపురం : రవీంద్రసినిమాస్	
కానూరు : శ్రీవిజయలక్ష్మీ	
పోరంకి : బాలాజీ సినివిల్లా	
ఉయ్యూరు : దీపక్ మహల్	
పామర్రు : గగన్‌మహల్	
చల్లపల్లి : కోమల	
అవనిగడ్డ : రామకృష్ణ	
పెడన : శ్రీకృష్ణతులసి	
కైకలూరు : మాగంటి థియేటర్	
నూజివీడు : ద్వారక కాంప్లెక్స్	
ఇబ్రహీంపట్నం : బాలాజీ ఐకానియా	
కొండపల్లి : శివకృష్ణ	
కంచికచర్ల : శ్రీనివాస మహల్	



ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : **88024 89999**
AJB-194339

» బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి. ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును స్పాట్ క్యాష్. (100% జెన్యూన్) సంప్ర. సెల్ : **945 945 3338.**
AJB-194336

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-194100

» ఆంధ్రా, నాగార్జున యూనివర్సిటీల ద్వారా DEGREE, P.G, MBA, MCA, AUTHORIZED STUDY & EXAM CENTER. డైరెక్టు 10th, ఒకే సం.లో ఇంటర్. భవ్య అకాడమి (Since : 2001) : **97053 35678.**
AJB-119

FOR SALE

» విజయవాడ పైపులరోడ్డు వాంబే కాలనీ దగ్గరలో గృహప్రవేశానికి సిద్ధంగా 125 చ.గలలో న్యూ 3 ఫ్లోర్స్ బిల్డింగ్ మరియు 2 BHK ఫ్లాట్ ప్రశాంత్ కాలనీ రోడ్ నెం.2లో అమ్మకు ✆ 80746 23884, 83176 37676
AJB -194364

పొలం అమ్మకము

» మొవ్వ మండలం, పెదసనగల్లు గ్రామంలో మెయిన్ కాలువను ఆనుకొని 5 ఎకరాల 70 సెంట్లు మాగాణి పొలము బోరు సౌకర్యముతో అమ్మబడును. సంప్ర: **90320 84418**
AJB -194121

PLOT FOR SALE

» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి మీ, బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ. 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర. **90328 90357.**
AJB -102

TO - LET

» విజయవాడ, ఆటోనగర్‌లో 3,4 రోడ్డులలో షాపులు అద్దెకు కలవు. బిర్యానీ, భోజనం, టిఫిన్ సెక్షన్‌కు పనికివచ్చే షాపులు కూడా అద్దెకు ఉన్నవి. సంప్ర. సెల్ : **96181 26161**
AJB - 194278

CHANGE OF NAME

» I Chunduru Sai Priya (Old name) D/o. Srinu, I have changed my name as **KATAMNENI SAI PRIYA (New name)** W/o. Katamneni Nagaraju, D.No: 5-70, Near panchayati office, Rayanapadu, Vijayawada Rural. Hereafter my name is known as **KATAMNENI SAI PRIYA (New name).**
AJB-194341

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మింపబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

అధ్వాన రోడ్డుతో అవస్థలు!

- అభివృద్ధికి నోచుకోని మల్లాయిచిట్టూరు ఆర్ అండ్ బీ రహదారి
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, గ్రామస్థులు

(ఘంటసాల - ఆంధ్రజ్యోతి)

ప్రధాన రహదారులు ధ్వంసమై ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మూడు గ్రామాలకు ప్రధానమైన రహదారి ఛిద్రమైనా కన్నెత్తి చూడటంలేదని వాహనచోదకులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ఘంటసాల మండలం మల్లాయిచిట్టూరు ఆర్ అండ్ బీ రహదారి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఘంటసాల జీలగలగండి వయా మల్లాయిచిట్టూరు, యండకుదురు 12కిలోమీటర్ల రహదారి పూర్తిగా ఛిద్రమైంది. 2019 టీడీపీ ప్రభుత్వ హయాంలో రహదారి మరమ్మతులకు నిధులు మంజూరు కాగా, కాంట్రాక్ట్ కొంతమేరకు అభివృద్ధి చేసి గాలికొదిలేశారు. అనంతరం ప్రభుత్వం మారటంతో రహదారి అభివృద్ధిని పూర్తిగా మరిచారు. దాంతో పెద్ద పెద్ద గోతులు పడి ప్రయాణించేందుకు వీలు లేకుండాపోయింది. అక్కడక్కడ రహదారి రాళ్లు లేచి మట్టి బయటపడుతున్నాయి. వర్షం వస్తే బైక్‌ల ప్రయాణం ఇబ్బందిగా మారింది. మల్లాయిచిట్టూరు గ్రామప్రజలు ఘంటసాల రావాలన్నా, మచిలీపట్నం వెళ్లాలన్నా ఈ రహదారే ఆధారం. ఇది పూర్తిగా ధ్వంసం కావటంతో ఆర్టీసీ సర్వీసుకు బ్రేక్ వేశారు. దీంతో వృద్ధులు, దివ్యాంగులు, రోగులు, విద్యార్థులు, గర్భిణులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతాంగం తమ పంటను తరలించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఈ రహదారిలో ప్రయాణిస్తున్న వాహనచోదకులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



అధ్వానంగా మల్లాయిచిట్టూరు ప్రధాన రహదారి

మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం

చల్లపల్లి పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయాలను తనిఖీ చేసిన ఎస్పీ

చల్లపల్లి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : మహిళల భద్రతకు అధిక ప్రాధాన్య మిస్తున్నట్టు ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలి పారు. చల్లపల్లి పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. శాంతిభద్రతలకు సంబంధించి పలు అంశాలపై సమీక్షించిన ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యతల ప్రకారం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండేలా డ్రగ్స్, గంజాయి రవాణాపై చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీషీటర్లు యాక్టివ్‌గా ఉన్నారా, ఇన్ యాక్టివ్‌గా ఉన్నారా పరిశీలన చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రహదారి భద్రత, డంకన్ డ్రైవ్, పోక్సో చట్టం తదితర అంశాలపై కళాశాలలో అవగాహన సమావేశాల నిర్వహణపై సూచనలు చేశా రు. పెండింగ్ కేసులు లేకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ క్వార్టర్స్‌ను పరిశీలించి సమస్యలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్, చల్లపల్లి సీఐ ఈశ్వరరావు పాల్గొన్నారు.



చల్లపల్లి సర్కిల్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు

చల్లపల్లి రాజా కోట పరిశీలన

చరిత్ర ప్రసిద్ధి చెందిన చల్లపల్లి రాజా కోటను ఎస్పీ ఆర్.గంగాధరరావు పరిశీలించారు. పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయాల తనిఖీ అనంతరంరాజా కోటకు వెళ్లారు. రాజా, పూర్వీకుల విగ్రహాలను, వంశవృక్షాన్ని చూసి వివరాలు తెలుసుకున్నారు.

కలంకారీ రంగులపై అవగాహన

గూడూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కప్పలదొడ్డి గ్రామంలో హెచ్‌సీఎల్ ఫౌండేషన్, వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కలంకారీ అర్టిజన్స్‌కి నేచురల్ కలర్ ఏ విధంగా తయారు చేయాలో అనే అంశంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యాండీక్రాఫ్ట్స్ యూడీసీ షరీఫ్ మాట్లాడుతూ, కలంకారీ అర్టిజన్ కార్డులు, డిపార్ట్‌మెంట్ కలంకారీకి ఏ విధంగా సహాయం చేస్తుందో వివరించారు. కొత్తగా కలంకారీ నేర్చుకునే వారికి శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ సునీత, కలంకారీ ప్రముకులు బీమలింగేశ్వరరావు, సాయిమోహన్, శ్యామలరావు, పీతాంబరం పాల్గొన్నారు.

దేవాలయాల భూములను రక్షించుకోవాలి

బంటుమిల్లి, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): దాతల ఆస్తులపై ప్రభుత్వం పెత్తనం చేస్తూ వారి ఉద్దేశ్యాలను నీరు కారరుస్తున్నాయని సమరసత ఫౌండేషన్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ తులసీ సూర్యప్రకాశరావు అన్నారు. బంటుమిల్లిలో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న దేవాలయ భూములు తిరిగి స్వాధీన పరచుకునేందుకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావం చేపట్టామన్నారు. దాతల ఆస్తులు, ఆర్థిక సహకారంతో ఏర్పడిన దేవాలయాలు రాజకీయవేత్తల పునరావాస కేంద్రాలుగా మారాయన్నారు. వేలాది ఎకరాల దేవాలయ భూములను అన్యాక్రాంతం చేస్తూ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుండడం వల్ల మన దేవాలయాలను మనం కాపాడుకునే సమయం ఆసన్నమైందన్నారు. విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావం కార్యక్రమానికి తరలి రావాలని కోరారు. ఎం.వెంకటరత్నం, యిల్లూరి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

జనసేన నేత విన్నకోట వీరబాబు మృతి

చల్లపల్లి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : జనసేన పార్టీ నాయకుడు విన్నకోట వీరబాబు(58) మృతిచెందారు. నడకుదురు రోడ్డులోని స్వగృహంలో వీరబాబు గుండెపోటుతో మృతిచెందగా మంగళవారం భౌతికకాయాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ సందర్శించి నివాళులు అర్పించారు. వీరబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, జనసేన నేతలు బొందలపాటి వీరబాబు, జివి.తాతారావు, ఉరిమి మణికాంత్ నివాళులర్పించారు.

నాగేశ్వర స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక ప్రవచనం

మచిలీపట్నం టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : మన గుడికింద టీటీడీ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కొజ్జిల్లిపేట నాగేశ్వర స్వామి ఆలయంలో ముత్తేవి శ్రీనివాస శశికాంత్ కార్తీకమాస విశిష్టతపై మాట్లాడారు. ఈవో శిరీష, తురగా ప్రసాద్ పాల్గొన్నారు.



నోటీసులు అంటించిన సచివాలయ సిబ్బంది

విద్యుత్ బకాయిదారులకు నోటీసులు

మచిలీపట్నం టౌన్ , నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నంలో కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన ఆస్తిపన్ను, ఇళ్ల పన్నుల బకాయిలు కోట్ల రూపాయల్లో పేరుకు పోయాయి. దీంతో మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది బకాయిదారులకు పవర్‌కట్ చేస్తామని నోటీసులు జారీ చేస్తున్నారు. ప్రైవేటు ఆస్తుల బకాయిలు ఎనిమిది కోట్ల వరకు ఉండగా ప్రభుత్వ రంగ సంస్థల ఆస్థుల బకాయిలు 10 కోట్ల వరకు ఉన్నాయి. సచివాలయ సిబ్బంది బకాయిదారులకు మంగళవారం డిమాండ్ నోటీసులు జారీ చేశారు. ఇళ్ల పన్నులు, కళ్యాణ మండపాలు, ప్రభుత్వ కార్యాలయాలు ఆస్థి పన్ను బకాయిలు వెంటనే చెల్లించాలని హెచ్చరికలు జారీ చేశారు.

రామలింగేశ్వరస్వామికి కర్పూర హారతి



నాగాయలంక, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం పర్వదినం సందర్భంగా నాగాయలంక రామపాదక్షేత్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో కర్పూర జ్యోతిని వెలిగించారు. ఘాట్ వద్దకు వందలాది మంది భక్తులు విచ్చేసి తిలకించారు. అనంతరం రామలింగేశ్వరస్వామికి వేదపండితులు హారతులిచ్చారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ

గూడూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై మంగళవారం గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి.రాజ్యలక్ష్మి అధ్యక్షతన శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, చిన్న రైతులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వరుస క్రమంలో వారికి గోనె సంచులు ఇవ్వాలన్నారు. వీఆర్వోలు కస్టోడియన్ అధికారులుగా వ్యవహరించి మిల్లుల దగ్గర ధాన్యం దిగుబడి ఆలస్యం చేయకుండా మానిటరింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజనేయకుమార్, బీఏఏలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

అడంగల్‌లో పేరు చేర్చాలి

- ఆర్డీవోకు పెదకళ్ళేపల్లి రైతు కేతరాజు శ్రీనివాసరావు వినతి

మచిలీపట్నం టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : మా తాతల నుంచి సంక్రమించిన ఎకరం పొలం అడంగల్‌లో నుంచి తీసివేశారు. నాలుగేళ్ల నుంచి తిరిగి చేర్చమని అడుగుతూనే ఉన్నా... మోపిదేవి రెవెన్యూ అధికారులు పట్టించు కోవడం లేదంటూ ఆర్డీవో స్వాతికి పెదకళ్లేపల్లికి చెందిన బాధితుడు కేతరాజు శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తంచేశారు. కార్యాలయంలో బాధితులు మంగళవారం సమస్యలను వినిపించుకున్నారు. ఈ సందర్భంగా కేతరాజు శ్రీనివాసరావు తమ పొలంపై బ్యాంకు రుణాలు ఇచ్చేది. అడంగల్ నుంచి పేరు తీసి వేయడంతో రుణం అందడం లేదని రైతు వాపోయారు. పోతేపల్లిలోని డ్రైనేజీ సమస్యను పరిష్క రించాలని ఆర్డీవోకు టీడీపీ నాయకుడు కాటం మధు వినతిపత్రం అందించారు.



ఆర్డీవో స్వాతికి వినతిపత్రం సమర్పిస్తున్న పెదకళ్లేపల్లికి చెందిన రైతు



సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో భక్తులు

వైభవంగా సత్యదేవ వ్రతాలు

అవనిగడ్డ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ఆవరణలో కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగాయి. అర్చకులు వ్రతాలు నిర్వహించారు. అంతకు ముందు కమలానంద భారతీ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని వ్రతాలు నిర్వహించటం ద్వారా ప్రపంచ శాంతి, హిందూ జాతి ఐక్యతకు దోహదపడ తాయన్నారు. ధర్మకర్తలు పోతరాజు భాస్కరరావు, అన్నపూర్ణ దంపతులు పూజా సామగ్రిని ఉచితంగా అందజేశారు. ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

● లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో స్వామికి లక్ష తులసీ అర్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు.

పాండురంగ స్వామి దేవాలయంలో..

మచిలీపట్నం టౌన్ : పాండురంగస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని సందర్శించారు. పాండురంగ స్వామి ఆలయ నిర్వాహకులు టేకి నరసింహం ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. గాంధీబొమ్మ సెంటర్‌లోని మహిషాసురమర్దని దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.



పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో అరుణ

బీచ్‌లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

జిల్లా పంచాయతీ అధికారి అరుణ

మచిలీపట్నం టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కార్తీకపౌర్ణమి సందర్భంగా ఈ నెల 15న భక్తులు మంగినపూడి బీచ్‌కు లక్షన్నరకు పైగా భక్తులు సముద్ర స్నానాలు చేసే అవకాశం ఉందని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి అరుణ సూచించారు. డీపీవో కార్యాలయంలో మంగళవారం జిల్లాస్థాయిలో పంచాయతీ కార్యదర్శులతో డీపీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగినపూడి బీచ్‌కు వచ్చే యాత్రీకులకు ఆహారం, తాగునీరు పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.యాత్రీకులకు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బీచ్‌కు వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ డప్పు కళాకారుడు
కుంపటి సూర్యభగవంతరావుకు ఘన నివాళి



ఘంటసాల, నవంబరు 12 (ఆంధ్ర జ్యోతి): డప్పు కళాకారులకు మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ అండగా ఉంటుందని ఆ సంఘ గౌరవ అధ్యక్షుడు మార్పు ఆశీర్వాదం తెలిపారు. చిట్టూర్పు శివారు ఈపురువాని గూడెంలో జాతీయ డప్పు కళాకారుడు కుంపటి సూర్యభగవంతరావు వర్ధంతి మంగళవారం జరిగింది. తొలుత సూర్యభగవంతరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవ చైతన్య కళా సంక్షేమ సంఘం ఛైర్మన్ దిరిశం బాలకోటయ్య, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బెల్లం జయ కుమార్ గుప్తా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు వాతావరణాన్ని గమనించాలి

మోపిదేవి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి పంట కోత దశకు రావటంతో వాతావరణ పరిస్థితులను చూసుకొని కోతలు చేపట్టాలని ఏవో హెబ్సిబా రాణి తెలిపారు. ప్రస్తుతం అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం రావివారిపాలెంలో నిర్వహించిన పొలం పిలుస్తోందిలో రైతులకు ఆమె పలు సూచనలు చేశారు.





ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11610, 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234